సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 5-1-2018



గతంలో జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేసి సరెండరైన ప్రతాప్



ప్రస్తుత జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కొర్సా అభిమన్యుడు

విల్లంబులతో ప్రతిఘటిస్తాం



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

ప్రభుత్వమే గిరిజనుల వివాదాన్ని పరిష్కరించాలి ● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మహాసభల్లో భవిష్యత్ ఉద్యమాలపై తీర్మానాలు ● జిల్లా కార్యదర్శిగా కనకయ్య ఎన్నిక

భద్రాచలం: హరితహారం పేరుతో ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములను ప్రభుత్వం గిరిజనుల నుంచి లాక్కోవాలని చూస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. పోలీసులు, అటవీశాఖ అధికారులు చేస్తున్న దాడులను, మహిళల పట్ల వ్యవహరిస్తున్న అసభ్యకర ప్రవర్తనను విరమించుకోకపోతే గ్రామాల్లో విల్లంబులతో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. భద్రాచలంలో బుధవారం ప్రారంభమైన సీపీఎం జిల్లా మహాసభలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా వారు

- మిగతా 2లో..


అవినీతి 'పాదం'

ఏసీబీకి చిక్కిన ఏఎల్ఓ

-3లో

అత్తను హత్య చేసిన కోడలు

ఎంత పని ప్రతాప్?



జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం

జిల్లా వ్యవసాయాధికారికి బాధ్యతలు అప్పగించని గత అధికారి

అవినీతి ఆరోపణలుండడంతో కమిషనరేట్‌కు సరెండర్ చేసిన కలెక్టర్

ఇప్పటికీ శాఖాపరమైన విచారణ చేపట్టని ఉన్నతాధికారులు

అవినీతి ఆరోపణల నేపథ్యంలో గత నవంబర్ 7న జిల్లా వ్యవసాయాధికారిని కలెక్టర్ సరెండర్ చేశారు. ఆయన స్థానంలో ఇప్పటికి ముగ్గురు అధికారులను నియమించారు. కానీ వారిలో ఏ ఒక్కరికీ సదరు అధికారి చార్జ్ అప్పగించలేదు. క్యాష్‌బుక్, చెక్ బుక్ హ్యాండోవర్ చేయలేదు. దీంతో వ్యవసాయ శాఖ రోజూవారీ ఖర్చులకు నిత్యం కలెక్టర్‌కు నోట్‌ఫైల్ పంపుతూ నెట్టుకొస్తోంది.

సాక్షి, కొత్తగూడెం:

జిల్లాలో గత రెండు నెలల కాలంలో వరుసగా ముగ్గురు జిల్లా వ్యవసాయ అధికారులు మారారు. ఈ ముగ్గురు అధికారుల్లో ఏ ఒక్కరికీ గతంలో జిల్లా అధికారిగా పనిచేసిన ప్రతాప్ చార్జ్(చార్జ్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్) అప్పగించలేదు. గత నవంబర్ 7వ తేదీ వరకు భద్రాద్రి జిల్లా వ్యవసాయాధికారిగా పనిచేసిన ప్రతాప్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో కొత్తగూడెం ఆర్డీఓతో విచారణ జరిపించిన కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు సరెండర్ చేశారు. అదే సమయంలో ఏడీఏ ఏ.శ్రీనివాసరావును ఇన్‌చార్జి జిల్లా వ్యవసాయాధికారిగా నియమించారు. కమిషనరేట్‌కు సరెండర్ చేస్తూ కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల్లో సీటీసీ(చార్జ్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్) అప్పగించాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో నవంబర్ 8న బాధ్యతలు తీసుకున్న

- మిగతా 2లో..

ప్రభుత్వం అందించిన కిట్లు

కిట్లలో ఉన్న వస్తువులు



కాస్మో 'కిట్స్'

గురుకుల విద్యార్థినులకు ప్రత్యేక కాస్మొటిక్ కిట్లు అందజేత

ఆరోగ్యకర సమాజ నిర్మాణమే లక్ష్యం

ఏడాదికి నాలుగుసార్లు పంపిణీ

2లో ...వివరాలు

భద్రాచలం సబ్ కలెక్టర్ పమేలా సత్పథి

రామాలయంలో పూజలు నిర్వహించి బాధ్యతల స్వీకరణ

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

భద్రాచలం: గిరిజన ప్రాంతమైన భద్రాచలంలో విద్య, వైద్య రంగాలను అభివృద్ధి పరచటం ద్వారా ప్రజానీకానికి సేవ చేస్తానని సబ్ కలెక్టర్ పమేలా సత్పథి అన్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్‌గా నియమితులైన ఆమె గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలతోపాటు మహిళా సమస్యలపై, పర్యాటక రంగంపై దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు నేరుగా సేవ చేయాలనే ధృఢ సంకల్పమే ఐఏఎస్ అధికారి అవ్వాలనే పట్టుదల తనలో పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా అమ్మతో పాటు గిరిజన

- మిగతా 2లో..



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ పమేలా సత్పథి

టీ-20 లీగ్‌లో భద్రాద్రి విజయం



కాకా మెమోరియల్ క్రికెట్ టోర్నీలో బ్యాట్స్‌మెన్ల ఆనందం

16లో

-సూపర్‌బజార్(కొత్తగూడెం)

11లో మినీ FOCUS

అంగన్‌వా డీలా!

భద్రాద్రి కొత్తగూడెం | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

విల్లంబులతో ప్రతిఘటిస్తాం

▶ మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా బహుజన డెమొక్రటిక్ లెఫ్ట్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. గిరిజనులకు దళితులకు భూములు పంచుతామని చెబుతూ వారి భూములనే లాక్కునేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో ఏ ఒక్కరికీ స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. గిరిజనుల మధ్య నెలకొన్న వివాదాన్ని ప్రభుత్వమే పరిష్కరించాలాన్నరు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి వెంకట్ మాట్లాడుతూ జిల్లా ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ గిరిజనులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఉద్యమాలు చేయాలని రాష్ట్ర నేత పి సోమయ్య పిలుపునిచ్చారు. సభల్లో కాసాని అయిలయ్య, ఎం సాయిబాబు, బీ హైమావతి, మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్ పాల్గొన్నారు. మహాసభలకు అధ్యక్ష కార్యవర్గ సభ్యులుగా భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, మర్లపాటి రేణుక, పుల్లయ్య, నబీ వ్యవహరించారు. సభల్లో పలు తీర్మానాలు చేసి వాటి అమలు కోసం భవిష్యత్‌లో ఉద్యమాలను చేపట్టాలని నిర్ణయించారు.

సీపీఎం జిల్లా తొలి మహాసభల తీర్మానాలు

- సహజ వనరులు పుష్కలంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పారిశ్రామిక అభివృద్ధి చేయాలి.
- దళితులకు భూముల పంపిణీతో పాటు, దళిత యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలి.
- సాగులో ఉన్న రైతులకు పరిహారం అందించేలా 2103 భూ సేకరణ చట్టాన్ని వర్తింపచేయాలలి.
- అసంఘటిత కార్మిక రంగంలో ఉద్యోగ భద్రత చట్టాన్ని అమలు చేయాలి.
- మహిళా, డ్వాక్రా సంఘాల సమస్యలు పరిష్కరించాలి. యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి.
- ముస్లీం మైనార్టీల సమస్యలపై, విద్యారంగం, ప్రొఫెషనల్ రంగాలపై పలు తీర్మానాలు చేశారు.

సీపీఎం జిల్లా కార్యదర్శిగా అన్నవరపు



అన్నవరపు కనకయ్య

భద్రాచలం: సీపీఎం జిల్లా కార్యదర్శిగా అన్నవరపు కనకయ్య ఎన్నికయ్యారు. గురువారం సీపీఎం జిల్లా మహాసభల్లో ఈ ఎన్నిక నిర్వహించారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా సున్నం రాజయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, యలమంచి రవికుమార్, గుగులోత్ ధర్మా, కొక్కెరపాటి పుల్లయ్య, అన్నవరపు సత్యనారాయణతో పాటు మరో 22మంది జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. జిల్లా కమిటీ సభ్యులుగా కాటబోయిన నాగేశ్వరరావు, ఎం జ్యోతి, కే బ్రహ్మాచారి, మర్లపాటి రేణుక, జాటోత్ కృష్ణ, కారం పుల్లయ్య, కున్సోత్ ధర్మా, లిక్కి బాలరాజు, రవీందర్, పిట్టల రవి, ఎస్ఏ నబీ, సరియం కోటేశ్వరరావు, కొర్సా చిలకమ్మ, రేపాకుల శ్రీనివాస్, ఎంబీ నర్సారెడ్డి, కొండపల్లి శ్రీధర్, దొడ్డా రవి, యలమంచి వంశీకృష్ణ, జీ పద్మ, నిమ్మల వెంకన్న, అర్జున్ బీఆర్ దాస్ ఎన్నికయ్యారు.

ఏంటి ప్రతాప్..?

▶ మొదటి పేజీ తరువాయి

శ్రీనివాసరావుకు చార్జ్ అప్పగించలేదు. నవంబరు 14వ తేదీన ఖమ్మం ఆత్మ పీడీ, రైతు శిక్షణ కేంద్రం డీడీగా ఉన్న విజయనిర్మల భద్రాద్రి జిల్లా వ్యవసాయాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. విజయనిర్మలకు కూడా సీటీసీ అప్పగించలేదు. అనంతరం గత డిసెంబరు 1వ తేదీన ఆసిఫాబాద్‌లో పనిచేస్తున్న కొర్స అభిమన్యుడు రెగ్యులర్ జిల్లా వ్యవసాయాధికారిగా జిల్లాకు వచ్చి బాధ్యతలు స్వీకరించారు. అయినా ఇప్పటివరకు ప్రతాప్ చార్జ్ అప్పగించలేదు. దీంతో వరుసగా మారిన ముగ్గురు అధికారులు 'ఎస్యూమ్ చార్జ్' తీసుకున్నారు. ఇక శాఖకు సంబంధించిన చెక్‌బుక్‌లు సైతం ప్రతాప్ వద్దే ఉన్నాయి. క్యాష్ బుక్ సైతం హ్యాండోవర్ చేయలేదు. దీంతో కలెక్టర్ బ్యాంకు ఖాతాను స్తంభింపజేశారు. జీతాలు నేరుగా సిబ్బంది ఖాతాల్లో జమ అవుతుండడంతో ఇతర అవసరాలకు సంబంధించి ఎప్పటికప్పుడు కలెక్టర్‌కు నోట్‌ఫైల్ పంపి అవసరాలు నెట్టుకొస్తున్నారు. చివరకు జిల్లా వ్యవసాయాధికారి సెల్‌ఫోన్ నంబరును సైతం ప్రతాప్ తనతో తీసుకెళ్లారు. కాగా ఆర్డీవోతో విచారణ చేయించిన కలెక్టర్ వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు సరెండర్ చేయడంతో శాఖాపరమైన విచారణ చేయించాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ కమిషనర్‌పై ఉంది. ఆ తరువాత చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఇప్పటివరకు శాఖాపరమైన విచారణ చేపట్టకపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలపై ప్రతాప్‌ను వివరణ కోరేందుకు 'సాక్షి' ప్రయత్నించగా.. ఆయన అందుబాటులోకి రాలేదు.

'సీతారామ' పనులు వేగవంతం

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

సాక్షి, కొత్తగూడెం: రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులను కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. తొలుత సీతారామ ప్రాజెక్టు కోసం చేపట్టిన ప్యాకేజీలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని గుర్రంగూడెం, పోకలగూడెం, మద్దుకూరు, గుంపెన తదితర గ్రామాల్లో భూ సేకరణ త్వరితగతిన చేసేందుకు అంకిత భావంతో పని చేయాలన్నారు. జూలూరుపాడు, గుండెపూడి, పాపకొల్లులలో భూ సర్వే వేగవంతం చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డు సహాయ సంచలకులను ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న భూముల్లో కాలువ తవ్వకం పనులను చేపట్టాలని ప్రాజెక్టు అధికారులను కోరారు. ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. రెవెన్యూ సిబ్బంది రోజు వారి పనుల వివరాలను పంపించాలన్నారు. విద్యుత్ పనులకు ఎలాంటి ఆటంకాలూ లేవని ప్రాజెక్టు అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్టు పనులు సిద్ధంగా ఉంచుకున్నందున రెవెన్యూ, సర్వే అధికారులు విధుల్లో అంకిత భావం కనబరిచి ప్రగతి సాధించాలన్నారు. సమీక్ష సమావేశంలో జేసీ ఎం.రాంకిషన్‌రావు, ఆర్డీఓ రవీంద్రనాథ్, సీతారామ ప్రాజెక్టు ఎస్ఈ నాగేశ్వరరావు, ఈఈ బాబూరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎండి.కుసుమకుమారి, రెవెన్యూ అధికారులుపాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

▶ మొదటి పేజీ తరువాయి

గ్రామాలకు వెళ్లినప్పుడు తన స్వీయ అనుభవంతోనే కలెక్టర్‌ను కావాలనే కోరిక ఏర్పడిందని చెప్పారు. విధుల్లో చేరే ముందు ఆమె భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు. గర్భగుడిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ తాయారు అమ్మవారు, అభయాంజనేయ స్వామి వారి ఆలయాలను కూడా దర్శించుకున్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సమగ్ర భూ సర్వే వివరాల నివేదికలను పరిశీలించారు.

సబ్ కలెక్టర్‌కు సాదర స్వాగతం

భద్రాచలం సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన పమేలా సత్పథికి అధికారులు సాదర స్వాగతం పలికారు. ఆర్డీఓ శివ నారాయణ రెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ, ఐటీడీఏ ఏపీఓ కె భీంరావ్, డీటీ శ్రీనివాస్, ఏజీపీ శ్యామ్యూల్ రాజ్ ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేశారు. స్వాగతం పలికారు.

సబ్ కలెక్టర్ ప్రొఫైల్

స్వస్థలం : ఒడిశా రాష్ట్రంలోని కోరాపూట్ జిల్లా సునాబేడా

భర్త: దీపాంకర్(ఆర్థోపెడిక్ వైద్యులు)

విద్యార్హత : కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్, సోషియాలజీ అండ్ హ్యూమన్ రైట్స్‌లో మాస్టర్ డిగ్రీ,

- ఇన్ఫోసిస్‌తోపాటు కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సీఎస్ఐఆర్)లో ఫెలోషిప్ సైంటిస్టుగా, స్కూల్ ఆఫ్ నర్సింగ్ శిక్షవో అనుసంధాన్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు.
- 2014లో సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసి జాతీయ స్థాయిలో 51వ ర్యాంకు సాధించారు.
- 2015 ఐఏఎస్ బ్యాచ్ అధికారిణిగా రంగారెడ్డి జిల్లాలో ట్రైనీ కలెక్టర్‌గా విధులు

కాస్మో 'కిట్లు'

నేలకొండపల్లి: గురుకుల విద్యను బలోపేతం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ప్రధానంగా గురుకులాల్లో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు.. వారికి ప్రత్యేక కాస్మోటిక్ కిట్లను పంపిణీ చేసేందుకు నిర్ణయించింది. విద్యార్థి దశలో ఉన్నప్పటి నుంచే శుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు చర్యలు చేపట్టింది. భవిష్యత్‌లో ఆరోగ్యకర సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఉమ్మడి జిల్లాలో 23 సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో దాదాపు 9 వేల మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. వారి శుభ్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక కాస్మోటిక్ కిట్లను గత డిసెంబర్ నుంచి అందజేస్తోంది. దీంతో బాలికలు చాలా ఏళ్లుగా ఎదుర్కొంటున్న శుభ్రత కష్టాలు చాలా వరకు దూరమయ్యాయి. ఈ కిట్లు వారికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గతంలో గురుకులాల్లో కాస్మోటిక్ చార్జీల కింద నగదును ఇచ్చేవారు. ఆ డబ్బుతో అవసరమైన వస్తువులు వచ్చేవి కావు. దీంతో తమ సొంత నగదుతో కొనేవారు. ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వస్తువులను ఉచితంగా ప్రభుత్వం అందిస్తోంది. దీంతో విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మూడు నెలలకోసారి..

సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలోని ప్రతి విద్యార్థినికి మూడు నెలలకోసారి ఈ కిట్లను అందించే ఏర్పాట్లు చేశారు. గతంలో కాస్మోటిక్ చార్జీల కింద రూ.100 నగదు ఇచ్చేవారు. గత డిసెంబర్ నుంచి డబ్బులు ఇవ్వకుండా రూ.300 విలువ చేసే వస్తువులను కిట్ల రూపంలో అందజేస్తున్నారు. సబ్బులు, షాంపూలు, కొబ్బరినూనె, పౌడర్, జట్టుకు వేసుకునే బ్యాండ్లు, మస్కిటో కాయల్స్, టూత్ పేస్ట్, బొట్టు బిళ్లలు, చేతులు శుభ్రం చేసుకునే లిక్విడ్, దువ్వెన, వివిధ వస్తువులతో కిట్లను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తోంది.

గురుకులాల బలోపేతానికి..



గురుకులాల్లో చదువుతున్న విద్యార్థినుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రకటించింది. వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని ప్రత్యేక కిట్లను పంపిణీ చేస్తోంది. గురుకులాల బలోపేతానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఏడాదిలో నాలుగుసార్లు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటాం.

– పుల్లయ్య, ఆర్‌సీఓ, గురుకుల విద్యాలయాల సంస్థ

'సీతారామ' కాలువ స్థలాన్ని పరిశీలించిన ఏసీసీఎఫ్

చండ్రుగొండ: మండలంలోని పోకలగూడెం పంచాయతీ అటవీ ప్రాంతంలో నిర్మించనున్న సీతారామప్రాజెక్ట్ స్థలాన్ని అడిషనల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శోభారాణి గురువారం సందర్శించారు. మండలంలో సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణంతో 166 ఎకరాల అటవీభూమి ముంపునకు గురవుతోంది. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులతోపాటు సీతారామప్రాజెక్ట్ ఇంజినీరింగ్ అధికారులు సంయుక్తంగా పర్యటించారు. కార్యక్రమంలో సీసీఎఫ్ రాజారావు, డీఎఫ్ఓ రాంబాబు, ఎఫ్‌డీఓ ముకుంద్‌రెడ్డి, చండ్రుగొండ రేంజర్ రాములు, సిబ్బందితోపాటు సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణ చీఫ్‌ఇంజినీర్ వీ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌కుమార్, డీఈఈ రాంప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



కాలువ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు



నేరాలకు అడ్డుకట్ట..

ఖమ్మంరూరల్:

నేరాలకు కారణమవుతున్న పరిస్థితులకు, నేరగాళ్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు). వీటి ఏర్పాటుపై ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ దృష్టి సారించారు. ''రోజు రోజుకూ పెరుగుతున్న నేరాలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోంది. అందుబాటులోగల సాంకేతిక పరిజ్ఞానాన్ని (టెక్నాలజీని) ఉపయోగించుకుంటోంది'' అని చెప్పారు. ఖమ్మం రూరల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని 32 కూడళ్లలో దాతల సహకారంతో క్లోజ్డ్ సర్క్యూట్(సీసీ) కెమెరాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటయ్యాయి. కంట్రోల్ రూ మ్‌ను గురువారం కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా, సబ్ డివిజన్ పరిధిలోని ప్రజాప్రతినిధులకు, వ్యాపారులకు, రాజకీయ నాయకులకు సీసీ కెమెరాల ప్రయోజనాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఏమన్నారంటే....

''నేరస్తులు కూడా టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నారు. మన భద్రత కోసం మనం అంతకన్నా ఎక్కువగా, నేర నియంత్రణకు ఉపయోగపడే సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి. హైదరాబాద్ వంటి మహా నగరాల్లో నిత్యకృత్యంగా మారిన నేరాల నియంత్రణలో, నేరగాళ్లను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. రానున్న రోజుల్లో దాతల సహకారంతో మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం. అపార్ట్‌మెంట్లలో, సినిమా హాళ్లలో, దుకాణాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిది. నేరాల అదుపునకు పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది. పోలీసులకు ప్రజలంతా సహకరించాలి''.


సమావేశంలో మాట్లాడుతున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్

ఒక్క సీసీసీ.. వందమంది పోలీసులతో సమానం

ఒకే ఒక్క సీసీ కెమెరా.. వందమంది పోలీసుల శక్తితో సమానమని ఖమ్మం అడిషనల్ ఎస్పీ కె.సురేష్‌కుమార్ అన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులను అభినందించారు. సమావేశంలో రూరల్ ఏసీపీ పి.నరేష్‌రెడ్డి, సీఐ తిరుపతిరెడ్డి, గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రవికుమార్, నాయకుడు సాధు రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మద్ది వీరారెడ్డి, కార్పొరేటర్ ధరావత్ రాంమూర్తి నాయక్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు.

> ప్రమాదం.. ప్రతీకారం..
> ప్రేమోన్మాదం.. క్రోధావేశం..
> వివాదం.. విరోధం.. విషాదం..
> అసాంఘిక శక్తులు.. అరాచక వాదులు..
> దొంగతనాలు.. దోపిడీలు.. దౌర్జన్యాలు..
> కిడ్నాపింగ్.. కిల్లింగ్.. స్నాచింగ్.. ఈవ్‌టీజింగ్..
> పూటకొక నేరం.. రోజుకొక ఘోరం..


కొత్తగూడెంలో జాడ లేవు

కొత్తగూడెం:

- భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పసికందు మాయమైంది. ఎవరు, ఎప్పుడు, ఎందుకు తీసుకెళ్లారో తెలియదు. ఫిర్యాదు అందుకున్న వెంటనే భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై అబ్బయ్య వేగంగా స్పందించారు. కేవలం 12 గంటల్లోనే కిడ్నాపర్‌ను పట్టుకున్నారు.
- పాల్వంచ పట్టణంలోని దుకాణంలో చోరీ జరిగింది. స్వల్ప వ్యవధిలోనే దొంగలను పోలీసులు పట్టుకున్నారు.
- అశ్వారావుపేట మండలంలోని ఏటీఎం కేంద్రం నుంచి ఓ మహిళ తన భర్తకు తెలియకుండా, ఆయన ఏటీఎం కార్డు ద్వారా నగదును కాజేసింది. ఫిర్యాదు అందిన వెంటనే ఈ కేసును పోలీసులు ఛేదించారు.

ఈ మూడు కేసులను ఛేదించడంలో, నేరస్తులను పట్టించడంలో పోలీసులకు సహాయపడింది సీసీ కెమెరాలే.

నేరాల నియంత్రణలో కీలకంగా మారిన సీసీ కెమెరాల ఏర్పాటు అవసరాన్ని కొత్తగూడెం పోలీసులు గుర్తించడం లేదు. దీనిపై వారు దృష్టి సారించడం లేదు.


కొత్తగూడెం వ్యూ..

పారిశ్రామిక ప్రాంతంగా, సింగరేణికి పరిపాలనకు కేంద్రంగా, జిల్లా కేంద్రంగా, వ్యాపార కూడలిగా.. ఇలా కొత్తగూడెం పట్టణం బహుముఖంగా పురోగమిస్తోంది. దినదినాభివృద్ధి సాధిస్తోంది. ఇక్కడి దుకాణాదారులు, వ్యాపారులు తమ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పట్టణ ప్రజల రక్షణ కోసం, నేరాల నియంత్రణం కోసం ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరాన్ని పోలీసు శాఖ విస్మరించింది. జిల్లా ఆవిర్భావంతో ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలన్నీ ఇక్కడే ఏర్పాటయ్యాయి. వీఐపీల రాకపోకలు పెరిగాయి. ఎక్కడైనా పెద్ద నేరమో, మరేదైనా దారుణమో, ఎప్పుడైనా ముష్కరుల అకృత్యాలో జరిగితే.. నేరగాళ్లను గుర్తించేందుకు, సమాచారం సేకరించేందుకు ఎంతో కీలక ఆధారాలుగా నిలిచే సీసీ కెమెరాల జాడలేవీ ఇక్కడ కనిపించడం లేదు.

మీ సంగతేమిటి..?

సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలంటూ కొత్తగూడెం పోలీసులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ''మాకు చెబుతున్నారు సరే.. మీ సంగతేమిటి..? జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఎన్ని కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు?'' అని, జిల్లా పోలీసు శాఖను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అత్తను చంపింది

పాల్వంచ: ఆ అత్తాకోడళ్ళ మధ్య కొన్నాళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. అత్తపై కోడలు కక్షగట్టింది. మరో ఇద్దరి సహకారంతో చంపింది. పాల్వంచ పట్టణంలోని వెంకటేశ్వర హిల్స్ కాలనీలో గురువారం ఈ దారుణం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు.. కేటీపీఎస్ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయ స్వీపర్ బూర్గుల దుర్గమ్మ(55)కు కొడుకు రాజేష్, కోడలు భాగ్యరాణి ఉన్నారు. కొన్నాళ్లుగా అత్తాకోడలు ఘర్షణ పడుతున్నారు. పెద్ద మనుషులు, పోలీసులు సర్దిచెప్పినప్పటికీ మార్పు లేదు. కేటీపీఎస్ హాస్పిటల్‌లో అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్న రాజేష్, బుధవారం రాత్రి డ్యూటీకి వెళ్లాడు. గాఢ నిద్రలో ఉన్న అత్త దుర్గమ్మ మొహంపై దిండుతో భాగ్యరాణి అదిమి, ఊపిరాడకుండా చేసి చంపింది. తెల్లారి ఏడు గంటల సమయంలో భర్తకు ఫోన్ చేసి, అత్తయ్య లేవడం లేదని.. ఒళ్లంతా చల్లబడిందని చెప్పింది. రాజేష్ వెంటనే వచ్చి, తల్లిని కేటీపీఎస్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. ఆమె అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదుతో మృతదేహాన్ని సీఐ రాఘవేంద్రరావు, ఎస్‌ఐ రవికుమార్ పరిశీలించారు. భాగ్యరాణిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

హత్యే..

దీనిపై సీఐ రాఘవేంద్రరావును 'సాక్షి' వివరణ కోరింది. ''దుర్గమ్మను కోడలే చంపినట్టుగా ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఆమెకు మరో ఇద్దరు సహకరించారు. వారు ఎవరన్నది తేలాల్సుంది'' అని చెప్పారు.



భాగ్యరాణిని తీసుకెళుతున్న పోలీసులు (ఇన్‌సెట్) దుర్గమ్మ మృతదేహం

అవినీతి 'పాదం'

లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన ఏఎల్‌ఓ


కార్మిక శాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు, (సర్కిల్‌లో) ఏసుపాదం


బాధితుడు బానోతు శ్రీనివాస్

ఖమ్మంమయూరిసెంటర్:

అవినీతి చేపపై ఏసీబీ ఉక్కు'పాదం' మోపింది. కూసుమంచి మండలం గురవాయిగూడెం గ్రామస్తుడు బానోతు శ్రీనివాస్, రెండేళ్ల క్రితం రుణంతో కారు కొన్నాడు. దానిని ట్రావెల్స్‌లో పెట్టేందుకుగాను రిజిస్ట్రేషన్ కోసం గత నెల 23న ఆర్టీఏ కార్యాలయానికి దరఖాస్తు చేశాడు. ముందుగా లేబర్ కార్యాలయంలో కారు ట్రావెల్స్ రిజిస్ట్రేషన్ చేయించాలని ఆర్టీఏ కార్యాలయ అధికారి సూచించారు. మీ సేవ కేంద్రంలో శ్రీనివాస్, రూ.1,170కు చలానా తీసి కార్మిక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్(ఏఎల్‌ఓ) ఏసుపాదాన్ని కలిశాడు. రిజిస్ట్రేషన్ చేసేందుకు ఆ అధికారి మూడువేల రూపాయలు లంచం అడిగాడు. శ్రీనివాస్ ప్రాధేయపడ్డాడు. రెండువేలు ఇస్తేనే పనవుతుందని ఏఎల్‌ఓ చెప్పాడు. రోజులతరబడి తిరిగినా ఆ అధికారి కనికరించలేదు. విసిగిపోయిన శ్రీనివాస్, ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. అధికారులు వలపన్నారు. గురువారం సాయంత్రం 5.50 గంటల సమయంలో ఏఎల్‌ఓకు శ్రీనివాస్ రెండువేల రూపాయలు ఇవ్వడం, ఏసీబీ సిబ్బంది పట్టుకోవడం వెంట వెంటనే జరిగాయి. ఆ అవినీతి అధికారిని డీఎస్పీ బీవీ సత్యనారాయణ అదుపులోకి తీసుకున్నారు. ఆ రెండువేల రూపాయలను సీజ్ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ దాడిలో ఏసీబీ ఇన్‌స్పెక్టర్లు రమణమూర్తి, పద్మ, వరంగల్ ఇన్‌స్పెక్టర్ సతీష్, సిబ్బంది ప్రతాపరెడ్డి, శ్రీనివాస్, చారి, పుల్లయ్య, సాక్షులు విశ్వరాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

లంచం అడిగితే చెప్పండి

ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ అధికారుల నంబర్లు 1064 (టోల్‌ఫ్రీ), 9440446146 / 9440446145 / 9440446147కు చెప్పాలని ఏసీబీ అధికారులు కోరారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్ప్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జంగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



భద్రాద్రి సమాచారం

తెల్లవారుజామున 4.30 గంటలకు దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో గురువారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	1,160	1,160
పెసలు	4,500	1,900
కందులు	4,000	3,000
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	4,725	3,000
ఎండుమిర్చి	8,925	6,200
తాలు మిర్చి	4,000	3,500
పత్తి	5,050	4,000

–ఖమ్మం,వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	158	185

పాడి-పంట

గాలికుంటు వ్యాధి గండం..

వేంసూరు మండల పశువైద్యాధికారి నాగేశ్వర రావు సూచనలు





వేంసూరు:



డాక్టర్ నాగేశ్వరరావు

పశువులు, జీవాలకు సోకే గాలికుంటు వ్యాధి తీవ్రతతో అవి తీవ్ర అనారోగ్యం పాలవుతాయి. రైతులు, పశు పోషకాలు త్వరగా గుర్తించి అప్రమత్తం కాకపోతే తీవ్రంగా నష్టపోయే ప్రమాదముంది. కొన్నిసార్లు పశువులు 24 గంటల వ్యవధిలోనే పూర్తిగా క్షీణిస్తాయి. ఇదొక అంటు వ్యాధి కావడంతో మిగతా వాటికి కూడా సోకుతుంది. ముఖ్యంగా పశువులు, మేకలు, గొర్రెలు, గాలికుంటు వ్యాధి బారిన పడకుండా టీకాలు వేయించాలి. వేంసూరు మండల పశువైద్యాధికారి నాగేశ్వరరావు వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలను ఇలా వివరించారు.

వ్యాధి లక్షణాలు..

యుక్త వయస్సులో ఉన్న పశువులకు ఎక్కువగా గాలికుంటు వ్యాధి సోకుతుంది. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్న పశువుల్లో, దేశవాళీ పశువుల్లో కంటే సంకరజాతి రకాల్లో ఎక్కువగా సోకుతుంది. శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. నోటి ఎఫిలీథియం, పళ్ల చిగుర్లు, నాలుక, ముట్టె, లోపలి ప్రాంతాల్లో బొబ్బలు ఏర్పడి 24 గంటల్లో చితికిపోతాయి. దీంతో పశువులు మేత నమలలేవు. నోటి నుంచి చొంగ కారుతుంది. కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి, ఆ తర్వాత అవి చితికిపోవడంతో సరిగ్గా నడవలేకపోతాయి. పొదుగుపై బొబ్బలు, ఒక్కోసారి పొదుగు వాపు కూడా వస్తుంది. బ్యాక్టీరియా బొబ్బలను ఆశ్రయించడంతో చీముతో కూడిన పుండ్లు తయారవుతాయి. చూడు పశువులకైతే గర్భస్రావం జరుగుతుంది. వ్యాధి సోకిన పశువుల పాలు తాగితే దూడలు చనిపోయే అవకాశముంది. పాడి పశువుల్లో పాల ఉత్పతి తగ్గుతుంది. నయం కావాలంటే కనీసం ఆరు నెలలు పడుతుంది.



గాలికుంటు వ్యాధితో గొర్రె నోటిపై పుండ్లు

చికిత్స విధానం..

ఈ వ్యాధి సోకిన పశువులను వేరు చేసి సత్వరమే చికిత్స చేయించాలి. పోటాషియం, పర్మాంగనేట్ నీళ్లతో పుండ్లను శుభ్రం చేయాలి. నోటి పుండ్లకు బోరో గ్లిజరిన్‌ను, కాలి పుండ్లకు జింక్‌ఆక్సైడ్, లొరాక్సిన్, హిమాక్స్ అయిట్‌మెంట్ వాడాలి. ఈగలు వాలకుండా వేపనూనె నింమ్లెంట్ మందులు వాడాలి. వైరస్ ఉన్నప్పుడు మందులు పని చేయవు. తర్వాత కలిగే అనర్థాల వల్ల నివారణకు యాంటీ బయాటిక్స్ 3–5రోజులు తప్పనిసరిగా వాడాలి. బొబ్బల వల్ల మేత మేయని పశువులు ఎక్కువగా సంరక్షణ లేకుండా మరణిస్తాయి. సులభంగా జీర్ణమయ్యే పోషక పదార్థాలతో కూడిన ఆహారం అందించాలి. జాద, జొన్నఅన్నం చిటికెడు ఉప్పు, బెల్లం కలిపి ప్రతిరోజూ తాగించాలి. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం పట్టణ పరిధిలోని బాబు క్యాంపు ఏరియాలో పట్టపగలే విద్యుత్ లైట్లు వెలుగుతున్నాయి. మరికొన్ని వీధుల్లో రాత్రి వెలగాల్సిన లైట్లు వెలగడం లేదు. ఫలితంగా పగలు వెలిగే లైట్ల వల్ల చార్జీలు నెలనెల పెరిగిపోతున్నాయి.
–సాత్విక్, బాబుక్యాంపు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9949702944

సమస్యలతో సహవాసం

- ఎక్కడ చూసినా చెత్త కుప్పలే
- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు



పేరుకుపోయిన చెత్త

పాల్వంచ: మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ సమీపంలో గల శేఖరం బంజర, సోనియానగర్, పిచ్చయ్య బంజర్, రాజీవ్ నగర్, బంగారు రామస్వామి గుంపు, గాంధీనగర్, కేసీఆర్ నగర్, పాలకోయ తండా, మంచికంటినగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. ఎక్కడ చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. డ్రెయినేజీలు నిండుకుని దుర్వాసన వెదజల్లుతున్నాయి. పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. నవభారత్ ఏరియాలో సుమారు రెండు వేల వరకు గృహాలు ఉన్నాయి. పట్టణానికి మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏరియాలు కావడంతో ఇక్కడి సమస్యలపై అధికారులకు పట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. పట్టణంలో రోజువారిగా పారిశుద్ధ్య చర్యలు చేస్తున్న మాదిరిగా ఇక్కడ కూడా చర్యలు చేపట్టాల్సి ఉండగా అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తుండటంతో ఈ ఏరియాలన్నీ చెట్ల పొదలు, చెట్లు, చెత్తా చెదారంతో అధ్వానంగా కనిపిస్తున్నాయి. పందులు, కుక్కలు బెడద ఎక్కువగా ఉన్నాయని వాటి నివారణ చర్యలు చేపట్టాలని పలువురు వాపోతున్నారు.

ఇంటినంబర్లు లేక అవస్థలు

మంచికంటి నగర్, శేఖరం బంజర, సోనియా నగర్ ఏరియాల్లో ఇంటినంబర్లు ఇవ్వడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇంటి నంబర్లు లేక కరెంట్ ఇవ్వడం లేదని, తమకు గుర్తింపు లేకుండా పోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తమకు ఇంటి నంబర్లు కేటాయించాలని అధికారుల దృష్టికి అనేక సార్లు కలిసినా ఫలితం లేకుండాపోయిందని వాపోతున్నారు.

పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి



నవభారత్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు సక్రమంగా చేపట్టడం లేదు. ఇక్కడి సమస్యలపై అధికారులకు పట్టడం లేదు. చెత్తకుప్పలు రోజురోజుకు పెరిగిపోతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి.
–వీరూ నాయక్

కుక్కల బెడద ఎక్కువగా ఉంది



నవభారత్ ఏరియాలో పందులు, కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాలి. కుక్కలు వివిధ పనుల నిమిత్తం వచ్చిపోయే వారిని గాయపరుస్తున్నాయి. పారిశుద్ధ్య చర్యలు అంతంత మాత్రంగానే నిర్వహిస్తున్నారు.
–భవాని

న్యూస్‌బాక్స్

మంత్రి జూపల్లికి ఎమ్మెల్యే జలగం కృతజ్ఞతలు

సాక్షి, కొత్తగూడెం: కొత్తగూడెం మండలంలోని నరసింహసాగర్ కొత్త అంజనాపురం రోడ్డుపై స్లాబ్ కల్వర్టు నిర్మాణానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రూ. 25 లక్షలను మంజూరు చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే జలగం వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు గతంలో నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం నిధులు మంజూరు చేయించారన్నారు.

రూ.73 కోట్లతో బియ్యం కొనుగోలు

సాక్షి, కొత్తగూడెం: గ్రేడ్ ఏ రకానికి సంబంధించిన బియ్యం రూ.73 కోట్లతో కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా పౌర సరఫరా అధికారి అమృతరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ తరుపున ఖరీఫ్ 2017–18, సీజన్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, గిరిజన సహకార సంస్థలు ఏర్పాటు చేసిన 101 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు మొత్తం 67, 168 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 6,412, రైతుల వద్ద నుంచి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు రూ. 1550 చొప్పన, రూ.73 కోట్లు చెల్లించి కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, పాలు పంపిణీ

సాక్షి, కొత్తగూడెం: లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మోతుకూరి మురళీధర్‌రావు పుట్టిన రోజును పురస్కరించుకొని కొత్తగూడెం లయన్స్ క్లబ్ మిలీనియం ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలును పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జీఎంటీ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ వి.శివప్రసాద్, క్లబ్ జోన్ చైర్‌పర్సన్ రాయల శాంతయ్య, జేబీ మోహన్, ఏబీ చారి, రాజయ్య, సత్తులూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

కొమ్ముగూడెం గ్రామ పాలకమండలి సమావేశం

జూలూరుపాడు: కొమ్ముగూడెం గ్రామ పాలకమండలి సమావేశం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ భూక్యా జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి వార్డు సభ్యులు తెచ్చి పరిష్కరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి సునీత, ఉపసర్పంచ్ బానోతు రూపా, బానోతు కిషన్, భూక్యా జవహర్, విజయలక్ష్మి, బానోతు చాప్లీ, వాంకుడోతు లచ్చి, ఏఎన్‌ఎం యూనిస్‌రాణి, అంగన్‌వాడీ టీచర్ విజయ, గుమస్తా ఈర్యా పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది

కొత్తగూడెంఅర్బన్: హైదరాబాద్‌లోని మోడల్ పోలీస్ స్టేషన్లలో జరిగిన శిక్షణ తరగతులకు కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ల ఆధునికీకరణలో భాగంగా సిబ్బంది అందరికి అన్ని రకాల విషయాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ఈ తరగతులను ఏర్పాటు చేశారు. మొదటి విడతలో భాగంగా ఇల్లెందు, కొత్తగూడెం సబ్ డివిజన్లలోని అధికారులు, సిబ్బందికి మోడల్ పోలీసు స్టేషన్ అయిన జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్లలోని రిసెప్షన్ ప్రాముఖ్యం, డీజీపీ ఇటీవల విడుదల చేసిన టీఎస్‌సీఓపీ యాప్ గురించి, అందులోని సాంకేతికపరమైన నేర విచారణకు సంబంధించిన విషయాలను ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం విభాగాల పనితీరును వివరించారు. ఈ శిక్షణ తరగతులు ఇల్లెందు సీఐ సారంగపాణి ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో ఎస్సైలు నరేష్ కుమార్, వెంకటేశ్వరరావు, ఏఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, ఐటీకోర్ టీం సభ్యులు పి.సంతోష్, బి.విజయ్, మహిళా కానిస్టేబుల్స్ రాణి, శిరోమణి పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి

టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్తయ్య

పాల్వంచ: ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో మార్పులు తెచ్చి, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్తయ్య అన్నారు. గురువారం స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఎంఈఓ సరస్వతీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్తయ్య మాట్లాడుతూ.. ఏకీకృత సర్వీసు రూల్స్ అమలులో జాప్యం కారణంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జె.వీరన్న, బుచి రాములు, శ్రీనివాసరావు, హరిసింగ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

6నుంచి నిరసన దీక్షలు

పాల్వంచ: ఎస్సీ వర్గీకరణ కోసం అఖిల పక్ష కమిటీకి ప్రధాని మోదిని కలిసేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తు 6,7,8 తేదీల్లో కొత్తగూడెంలో చేపట్టే నిరసన దీక్షలను తెలంగాణ మాదిగ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ మోదుగు జోగారావు అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో జోగారావు మాట్లాడారు. జేఏసీ మండల అధ్యక్షులు ఆదూరి సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి వరికిల్ల సమ్మయ్య, నాగేంద్ర, కృష్ణ, వినోద్ కుమార్, హుస్సేన్, సాగర్, జగదీష్, సారయ్య, ఉమా ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటికో మరుగుదొడ్డి తప్పనిసరి

కొత్తగూడెంరూరల్: గ్రామాల్లో ఇంటికో మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం కారుకొండ, చాతకొండ గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరుగుదొడ్డి లేని ప్రతి ఇంట్లో నిర్మించుకోవాలన్నారు. గ్రామ సభలో కారుకొండ సర్పంచ్ మాళోతు భారతి, చాతకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు , ఈటీపీఆర్టీ రమేష్ పాల్గొన్నారు.

హెల్త్ సబ్‌సెంటర్ల భవనాలకు రూ.28 లక్షల మంజూరు

జూలూరుపాడు: స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) పరిధిలోని పడమటనర్సాపురం, అన్నారుపాడు ఆరోగ్య ఉపకేంద్రాల నూతన భవనాల నిర్మాణానికి రూ.28 లక్షలు మంజూరైనట్లు ఐటీడీఏ ఏఈ రామిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన అన్నారుపాడు గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి కావల్సిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పడమటనర్సాపురం, అన్నారుపాడు గ్రామాల్లోని ఆరోగ్య ఉపకేంద్రాల భవనాలకు ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్క భవనానికి రూ.14 లక్షలు చొప్పున నిధులు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మూడు చిట్టిబాబు, ఎంపీటీసీ బానోతు పార్వతి, టీఆర్ఎస్ నాయకులు బానోతు శంకర్, బి.ప్రసాద్, గ్రామస్తులు ఉన్నారు.

పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

కొత్తగూడెం: పాత కొత్తగూడెంలోని మార్వాడి క్యాంపులో ఉన్న ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం అల్పాహారాన్ని అందచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురి దుర్మరణం

గురువారం రెండు ప్రమాదాల్లో ఇద్దరు, విద్యుదాఘాతంతో ఒకరు మృతిచెందారు.

పాల్వంచరూరల్: డీసీఎం ఢీకొనడంతో బైక్‌పై వెళుతున్న ముగ్గురిలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని పునుకుల గ్రామ రైతు మాడుగుల చిన్న భద్రయ్య(45), తన భార్య రేణుక, కుమార్తె నందినితో కలిసి ద్విచక్ర వాహనంపై మొండికట్టలోని దాసరి కృష్ణయ్య ఇంట శుభకార్యానికి గురువారం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద డీసీఎం ఢీకొంది. చిన్న భద్రయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య కాళ్లు విరిగాయి. కుమార్తెకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఖమ్మం ఆస్పత్రికి, మృతదేహాన్ని పాల్వంచ ఆస్పత్రికి పోలీసులు తరలించారు. చిన్న భద్రయ్య సోదరుడు రాంబాబు ఫిర్యాదుతో వ్యాన్ డ్రైవర్ రామారావుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

బైక్‌ను లారీ ఢీకొని యువకుడు..

కామేపల్లి: బైక్‌ను లారీ ఢీకొనడంతో యువకుడు మృతిచెందాడు. మండలంలోని గోవింద్రాల గ్రామస్తుడు హట్కర్ ప్రేమ్‌కుమార్(23), గురువారం గ్రామ సమీపంలోగల మిరప తోట నుంచి బైక్‌పై ఇంటికి వస్తున్నాడు. లింక్ రోడ్డు నుంచి డోర్నకల్–కొత్తలింగాల రోడ్డు ఎక్కడం, అదే సమయంలో డోర్నకల్ వైపు నుంచి వేగంగా వచ్చిన లారీ వెనుక నుంచి ఢీకొనడం క్షణకాలంలో జరిగాయి. అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. లారీని వదిలేసి డ్రైవర్ పరారై, గ్రామంలో ఒకచోట నక్కాడు. అతడిపై గ్రామస్తులు దాడి చేసి పోలీసులకు అప్పగించారు.

విద్యుదాఘాతంతో యువ రైతు..

ఏన్కూరు: మండలంలోని హిమామ్‌నగర్‌లో గురువారం విద్యుదాఘాతంతో రైతు లకావత్ సంతోష్(24) మృతిచెందాడు. తన పొలంలోని విద్యుత్ మోటారును మరమ్మతుల అనంతరం సంతోష్, నవీన్, ఉపేందర్, మరో ముగ్గురు కలిసి పైపులు దింపుతున్నారు. ఒక పైపు జారి, పక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. పైపులు పట్టుకున్న సంతోష్, నవీన్, ఉపేందర్‌కు విద్యుత్ షాక్ తగిలింది. వీరిని మిగతా వారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో సంతోష్ మృతిచెందాడు. మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

పగబట్టిన విధి

సంతోష్ కుటుంబాన్ని విధి పగబట్టింది. సెప్టెంబర్ 23న రోడ్డు ప్రమాదంలో సంతోష్ నానమ్మ లాలమ్మ, పిన్ని శాంతి మృతిచెందారు. ఇప్పుడు సంతోష్ మృతిచెందాడు.

కన్న కొడుకే..
నరకం చూపిస్తున్నాడు..

ఏ దంపతులైనా.. తమకు ఒక్క మగ సంతానమైనా కలగాలని కోరుకుంటారు. ఈ జంట కూడా అలాగే అనుకుంది. వారికి కొడుకు పుట్టాడు.

తామిద్దరం తనువు చాలిస్తే.. పున్నామ నరకం నుంచి తప్పిస్తాడని ఆనాడు ఆ యువ దంపతులు ఆనంద భాష్పాలు రాల్చారు.

వృద్ధాప్యంతో అశక్తులుగా మారిన తమకు.. బతికుండగానే నరకం చూపిస్తున్నాడని ఇప్పుడీ వృద్ధ దంపతులు కన్నీరు కారుస్తున్నారు.



తమ ఇంటి ముందు కూర్చున్న సుదర్శనాచారి, స్వరాజ్యలక్ష్మి దంపతులు

పాల్వంచ: ఆయన.. పమ్మి సుదర్శనాచారి. ఆమె.. పమ్మి స్వరాజ్యలక్ష్మి. కేటీపీఎస్ ఫోర్‌మెన్‌గా 2009లో ఆయన ఉద్యోగ విరమణ చేశారు. తన కష్టార్జితంతో పాల్వంచలోని గట్టాయిగూడెం ఆదర్శనగర్‌లో ఇల్లు నిర్మించుకున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు (సతీష్ కుమార్), ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ముగ్గురికీ వివాహాలయ్యాయి. పట్టణంలోని శాస్త్రి రోడ్డులో 'జానకీరామ జ్యూయలరీ షాపు'ను సతీష్ కుమార్ నడిపిస్తున్నాడు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలైన కామేశ్వరిని ఇతడు కులాంతర వివాహం చేసుకున్నాడు. ఈ వివాహానికి సతీష్ కుమార్ తల్లిదండ్రులు అయిష్టంగానే అంగీకరించారు. నలుగురూ కలిసే ఉంటున్నారు.

- సుదర్శనాచారి–స్వరాజ్యలక్ష్మి దంపతులను కొడుకు–కోడలు కొన్నాళ్లుగా వేధిస్తున్నారు. తమ పేరిట ఇల్లు రాయాలని పట్టుబడుతున్నారు. ఇంటి నుంచి వెళ్లిపోవాలని మానసికంగా వేధిస్తున్నారు. 'బయటకు వెళ్లకపోతే.. కట్నం తేవాలంటూ వేధిస్తున్నారని కేసు పెట్టిస్తా, జైలుకు పంపిస్తా'నని కొడుకు బెదిరిస్తున్నాడు. సుదర్శనాచారికి రెండుసార్లు, స్వరాజ్యలక్ష్మికి ఒకసారి గుండె ఆపరేషన్ జరిగింది. తమను సరిగ్గా చూసుకోకపోవడంతోపాటు తరచూ ఘర్షణ పడుతుండడంతో ఆ దంపతులు మనోవేదనతో కుమిలిపోతున్నారు.
- ''గుండె ఆపరేషన్ చేయించుకున్న మీకు.. మానసిక ప్రశాంతత అవసరం'' అని వైద్యులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే, తప్పనిసరి పరిస్థితుల్లో ఆ దంపతులు గడిచిన రెండేళ్లపాటు తమ బంధువుల ఇళ్లలో ఉన్నారు. గురువారమే తమ ఇంటికి వచ్చారు.
- వీరిని ఆ కొడుకు లోపలికి రానివ్వలేదు. తలుపుకు తాళం వేసి బయటకు వెళ్లిపోయాడు. ఆ దంపతులు గేటు ముందు మెట్లపై కూర్చున్నారు. ఈ విషయం తెలిసి, అక్కడకు వచ్చిన చుట్టుపక్కల వారిని చూసి.. ''సాయం చేయండి'' అంటూ, దీన వదనంతో రెండు చేతులెత్తి వేడుకుంటున్నారు.
- సమాచారమందుకున్న మీడియా ప్రతినిధులు అక్కడకు వెళ్లారు. ఇంటి వద్ద హడావుడిగా ఉండడంతో ఆ దంపతుల కొడుకు సతీష్ కుమార్ వచ్చాడు. ''వారం పది రోజుల్లో ఇంటిని మేమే ఖాళీ చేసి వెళ్లిపోతాం'' అని, మీడియాతో అతడు అసహనంగా చెప్పి వెళ్లిపోయాడు. తాళం మాత్రం తీయలేదు. ఆ వృద్ధ దంపతులు రాత్రి వరకు అలా అక్కడే కూర్చున్నారు. దీనిపై ఎస్‌ఐ రవికుమార్‌ను వివరణ కోరగా... ''మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదు'' అని చెప్పారు.

పీహెచ్‌సీని సందర్శించిన కాయకల్ప టీమ్

సుజాతనగర్‌లో అందుతున్న సేవలపై సంతృప్తి


సిబ్బందితో మాట్లాడుతున్న కాయకల్ప అవార్డు కమిటీ రాష్ట్ర మెంబర్ కోటిరెడ్డి

సుజాతనగర్: సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప అవార్డు కమిటీ రాష్ట్ర మెంబర్, భద్రాచలం ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎంవీ కోటిరెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రిలోని ల్యాబ్, ఫార్మసి, వార్డు, డిస్పెన్సరీ గదులతో పాటు టాయిలెట్స్‌ను పరిశీలించారు. కాయకల్పలో చేపట్టే అప్‌కీపింగ్, శానిటేషన్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, సపోర్టివ్ సర్వీసెస్, హైజిన్ ప్రమోషన్ అనే ఆరు అంశాలకు అనుగుణంగా ఆస్పత్రి ఉందా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆస్పత్రిలో అందుతున్న సేవలు డబ్ల్యూహెచ్ఓ (ప్రపంచ ఆరోగ్య సంస్థ) నామ్స్ ప్రకారం ఉన్నాయా? లేదా? అన్న విషయాలను పరిశీలించి మార్కులు కేటాయించనున్నట్లు చెప్పారు. మిగిలిన పీహెచ్‌సీలను కూడా పరిశీలించి నివేదికలను హైదరాబాద్‌కు పంపనున్నట్లు వివరించారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవల విషయంలో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కె.దయానంద స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి భాస్కర్‌నాయక్, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శృతి, వైద్యాధికారులు పోటు వినోద్, కె.రాజశేఖర్, ఆయుర్వేద వైద్యురాలు శ్రీలత, హెచ్ఈఓ దుర్గాప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ పి.ప్రమీల,హెల్త్ సూపర్‌వైజర్ బి.హరిసింగ్, ల్యాబ్ టెక్నీషియన్ జగదీష్, ఫార్మాసిస్ట్ శంకర్, స్టాఫ్ నర్సులు సాంబ్రాజ్యలక్ష్మీ, కవిత, వైద్య సిబ్బంది ఎస్.శ్రీనివాసులు, టి.వీరన్న, శకుంతల, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సిబ్బందికి ప్రశంసపత్రాల అందజేత


అకున్ సబర్వాల్‌తో ప్రశంసపత్రాలు అందుకున్న ఉమ్మడిజిల్లా ఎక్సైజ్ సిబ్బంది

ఖమ్మంక్రైం: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2015నుంచి 2017 వరకు గుడుంబాను నిర్మూలించటంలో విశేషంగా కృషిచేసిన ఎక్సైజ్ సిబ్బందికి గురువారం రాష్ట్రస్థాయి ప్రశంసా పత్రాలను అందజేశారు. హైదరాబాద్‌లోని అబ్కారీ భవనంలో రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. ఎక్సైజ్ సీఐలు ఖమ్మం–1వనటౌన్‌లో పనిచేస్తున్న కె.రాజు (ఇల్లెందులో పనిచేస్తున్న సమయంలో), కరీంనగర్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న కె.విజయ్‌కుమార్ (ఖమ్మం ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న సమయంలో) హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేస్తున్న ఎ.మోహన్‌బాబు (వైరా ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న సమయంలో) ప్రశంసా పత్రాలకు ఎంపికయ్యారు. అదేవిధంగా వైరా ఎక్సైజ్ ఎస్ఐగా పనిచేస్తున్న రాజిరెడ్డి, కొత్తగూడెం ఎస్ఐ అహ్మద్, కొత్తగూడెం, ఖమ్మంలో కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న సుమంత్‌కన్నా, నిర్మల జ్ఞాపికను అందుకున్న వారిలో ఉన్నారు. వీరిని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్లు నరసింహారెడ్డి, సోమిరెడ్డి అభినందించారు.

వేతన సవరణ కమిటీని నియమించాలి

యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి



మాట్లాడుతున్న చావా రవి

పాల్వంచ: రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల వేతన సవరణ గడువు ముగిసినందున తక్షణమే కొత్త కమిటీని నియమించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. గురువారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో పాల్వంచ, ములకలపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జిల్లా కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చావా రవి మాట్లాడుతూ.. గత కమిటీలోని జరిగిన నష్టాన్ని భర్తీ చేసే విధంగా కొత్త పీఆర్‌సీ ఉండాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎంతో నష్టదాయకం అయిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలన్నారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్స్‌ను న్యాయ పరమైన ఆటంకాలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు బి.రాజు, పాల్వంచ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.రాంబాబు, బి.నగేష్, ములకలపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు అశోక్, కిషోర్, అంబ్రికా జాదవ్, రాము, జానకీ రాములు, వెంకట్, సుధాకర్, ఎం.శ్రీనివాస్, యాకూబ్ పాషా, గోవింద రావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన


సువర్ణ పుష్పార్చన చేస్తున్న అర్చకుడు

పాల్వంచరూరల్: మండల పరిధిలోని కేశవాపురం, జగన్నాథపురం గ్రామాల మధ్య కొలువుదీరిన శ్రీకనకదుర్గ(పెద్దమ్మతల్లి) ఆలయంలో గురువారం అర్చకులు అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో అర్చన నిర్వహించారు.

అనంతరం అమ్మవారికి హారతి, నివేదన, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ కోడీబాలశౌరి, ధర్మకర్త కొండ హనుమంతరావు, భక్తులు పాల్గొన్నారు.

పెరల్స్ ఖాతాదారులకు బకాయిల చెల్లింపునకు చర్యలు

సింగరేణి(కొత్తగూడెం): పెరల్స్ ఖాతాదారులకు బకాయిల చెల్లింపుపై సెబీ చర్యలు చేపట్టినట్లు చేసిందని పెరల్స్ ఇన్వెస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ జాతీయ కమిటీ జాయింట్ సెక్రటరీ కాశబోయిన శ్రీనివాసరావు తెలిపారు. గురువారం కొత్తగూడెంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుధీర్ఘ నిరీక్షణ తరువాత సెబీ ఈ నిర్ణయం తీసుకోవటం పట్ల సంఘం నాయకులు వ్యక్తం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఖాతాదారులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని పేర్కొన్నారు. రూ. 2,500 రావాల్సిన ఖాతాదారులకు వారి పూర్తి వివరాలను సెబీ తెలియపరిచిన వెబ్‌సైట్ www. sebicommiteepaclrefend. com లో నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 91772 36948ను సంప్రదించాలని కోరారు.

రూ.22 కోట్లతో పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధి పనులు

పాల్వంచ: మున్సిపాలిటీలో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని స్లమ్ ఏరియాల అభివృద్ధికి త్వరలోనే మహర్దశ కలగనుంది. సుమారు రూ.22 కోట్ల అభివృద్ధి పనులకు అధికారులు టెండర్లకు పిలిచారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ ఫండ్ రూ.2.40 కోట్లు, ఎల్ఆర్ఎస్ 9.28కోట్లు, సీఎస్ఆర్ 2.65 కోట్లు, జనరల్ ఫండ్ రూ. 38లక్షలు, స్పెషల్ డెవలెప్ మెంట్ గ్రాంట్ రూ.7.87లక్షలను కేటాయించారు. ఈ నిధులతో జయమ్మ కాలనీ, వనమాకాలనీ, వికలాంగుల కాలనీ, వెంకటేశ్వర హిల్స్ కాలనీ, ఇందిరా కాలనీ, నవభారత్ ఏరియా మొత్తం కాలనీల్లో రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టనున్నారు. అయితే టెండర్ ఫారాలు దాఖలు చేసేందుకు గురువారం చివరి రోజు కావడంతో కాంట్రాక్టర్లు భారీ ఎత్తున మున్సిపాలిటీ కార్యాలయానికి రావడంతో ఆవరణ కోలహాలంగా మారింది. మున్సిపల్ కమిషనర్ షఫిఉల్లా సమక్షంలో ఫారాలను దాఖలు చేశారు. త్వరలోనే వాటిని పరిశీలించి పనులు అప్పగిస్తామని కమిషనర్ తెలిపారు.



కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు

ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మదినం సందర్భంగా గురువారం ఆయన మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.. చిత్రంలో ఎంపీ బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు..

తండాలను పంచాయతీలుగా ప్రకటించాలి

జేఎంబీ జాతీయ అధ్యక్షుడు రాములు నాయక్

సుజాతనగర్: ఎన్నికల హామీలో భాగంగా తక్షణమే గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించాలని జేఎంబీ గిరిజన సేవా సంఘ్ జాతీయ అధ్యక్షుడు రాములు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతంపేట బంజర గ్రామంలో ఆ సంఘం కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు లావుడ్యా భాను ప్రసాద్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల హామీ ప్రకారం ఇంటికో ఉద్యోగం, భూమి లేని వారికి 3 ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా భానోత్ మాన్‌సింగ్ నాయక్‌ను ఎన్నుకున్నారు. జేఎంబీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్యా రవినాయక్, నాయకులు రాజేష్, కళ్యాణ్, రవీందర్, సురేష్, బాలకృష్ణ, కుమార్ పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగిరం చేయండి

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కొత్తగూడెంఅర్బన్: ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో క్రమబద్ధీకరణపై ఇల్లెందు మున్సిపాలిటీ అధికారులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇల్లెందు మున్సిపాలిటీలోని ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం 171ను జారీ చేసినట్లు చెప్పారు. క్రమబద్ధీకరణకు ప్రజలు చేయాల్సిన దరఖా స్తును విడుదల చేసినట్లు వివరించారు. దరఖా స్తు నమూనాలో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. అలాగే దరఖాస్తుతో ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్‌కార్డు, డ్రైవిం గ్ లైసెన్స్, రిజిస్టరు సేల్ డాక్యుమెంట్, ప్రాపర్టీ ట్యాక్స్ రసీదు, విద్యుత్ బిల్లు, వాటర్ బిల్లు, రెండు పాస్‌పోటోలు జతపరచాలన్నారు. ఈనె ల 16 నుంచి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ దరఖస్తులను ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 వరకు స్వీకరిస్తారన్నారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరణ

కొత్తగూడెంటౌన్: పీఆర్‌టీయూటీఎస్ డైరీని జిల్లా కల్టెకర్ రాజీవ్‌గాంధీ హన్మంతు గురువారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడతూ.. ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు, బి. రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. హరిసింగ్ రాథోడ్, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.





పదిలమేనా..?

పరీక్షల ఒత్తిడి వద్దు..ప్రణాళికే ముద్దు

కామన్ ఎగ్జామ్స్ అంటే..పదో తరగతి పిల్లల భయం అంతాఇంతా కాదు. కానీ..ఎలా రాయాలో..? ఏం చదవాలో..? అని ఊరికే ఒత్తిడికి గురికావొద్దు. ఇంతకాలం విన్న పాఠాలను చక్కటి ప్రణాళికతో సాధన చేస్తే..ముఖ్యమైన సబ్జెక్టులపై మరింత దృష్టి పెడితే..మంచి ఫలితాలొస్తాయని గ్రహించాలి. బట్టీ పట్టే విధానం వీడి, నిద్రమాని చదవడం ఆపేసి, ఆహార విషయంలో నిర్లక్ష్యాన్ని చెరిపేసి..శ్రద్ధ పెట్టి కాసేపు చదివినా, ప్రాధాన్యం గుర్తించి సాధన చేసినా మంచి గ్రేడ్ పొందొచ్చని సూచిస్తున్నారు నిపుణులు.




చుంచుపల్లి హైస్కూల్‌లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు

కొత్తగూడెం:

మార్చి 15 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో 13,235మంది విద్యార్థులు తొలిసారి పబ్లిక్ పరీక్ష రాయనున్నారు. ఇందుకోసం ఇప్పటి నుంచే అన్ని పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చదివిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాప్టర్ల వారీగా విభజించి, ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశారు. తొలుత విద్యార్థులు పరీక్షలకు విషయ ప్రాధాన్యంగా సాధన చేయాలి. తొలుత వందశాతం సబ్జెక్టుపై పట్టు సాధించాలి. అనంతరం పాత పరీక్ష పత్రాలను పరిశీలించి సబ్జెక్ట్‌లు, చాప్టర్లలో ప్రశ్నలు అడిగే విధానం తీరును పరిశీలించాలి. విశ్లేషించుకుని అవగాహన పెంచుకోవాలి. పదో తరగతి విద్యార్థులు నిరంతరం సమగ్ర మూల్యాంకన విధానం(సీసీఈ)లో భాగంగా పట్టు సాధించాలి. అవసరం మేరకు గ్రూప్ స్టడీ ఉండాలి. ఈ విషయంలో లాభ, నష్టాలు రెండూ ఉన్నాయి. అవసరమైన సబ్జెక్ట్‌ల, చాప్టర్ల మేరకు పాటిస్తే మంచిది. అదీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పర్యవేక్షణలో సాగితే ఉపయోగకరం.

ఆహారం కీలకం..



విద్యార్థులు కష్టపడి, శ్రమించి సాధన చేసే ఈ రోజుల్లో తగినట్లుగా సమతుల్య, పౌష్టికాహారం అందాలి. మానసికంగా, శారీరకంగా అలసిపోయే అవకాశాలు ఉండటంతో ఆ ప్రభావం సాధనపై పడకుండా ఆహార నియమావళిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యానికి హానిచేసే ఫాస్ట్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండడం మంచిది. వీటి వలన అనారోగ్యం పాలైతే కీలక సమయం వృథాగా మారుతుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో స్నాక్స్ తీసుకోవాలి.

హాయిగా నిద్రపోండి..




కీలక సమయంలో విద్యార్థులు ఆరోగ్యం, నిద్ర విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంత చదివినా రోజుకు కనీసం 6గంటల నిద్ర పోవాల్సిందే. అనవసరంగా అర్ధరాత్రి వరకు చదివి ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. ఎక్కువసేపు మేల్కొంటే ఉదయం ఇబ్బంది పడతారు. జ్వరాలు, అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. తల్లిదండ్రులు ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి.

స్పెషల్ టెస్ట్‌లు..



సాధారణంగా జనవరి నెలలో స్పెషల్ టెస్ట్‌లు పెడుతుంటారు. ఇవి చాలా ముఖ్యం. వాటి ఫలితాలను విశ్లేషించుకుంటూ తక్కువగా మార్కులు వచ్చే సబ్జెక్టులు, చాప్టర్ల విషయంలో కీలక సాధన చేయాలి. ప్రశ్నలను పలు విధాలుగా అడిగే తీరును విశ్లేషించుకుంటూ ముందుకు సాగాలి. ఏ సబ్జెక్ట్ కష్టంగా అనిపిస్తుందో తెలుసుకుని బాగా చదవాలి.

కాలక్షేపానికి టాటా..



ఇది పరీక్షా కాలం కాబట్టి..విద్యార్థులు ఆటపాటలకు దూరంగా ఉండాలి. కాలక్షేపం మానాలి. ఆటపాటలకు, మాధ్యమాలకు టాటా చెప్పేయాలి. ప్రధానంగా టీవీ, సినిమాలకు దూరంగా ఉండాలి. కంప్యూటర్ గేమ్స్, సెల్‌ఫోన్‌ల జోలికి పోవద్దు. ఇక సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్ట్రాగామ్, ట్విట్టర్ వంటి వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

ప్రశాంతత ముఖ్యం..



పరీక్షలు అనగానే విద్యార్థుల్లో భయాందోళనలు ఉంటాయి. వీటిని పోగొట్టేందుకు, ఒత్తిడిని తొలగించుకునేందుకు ఏకాగ్రతను పెంచుకునేందుకు కొద్దిసేపు యోగాను పాటిస్తే మంచింది. వీలైనంత వరకు ఈ రోజుల్లో ఆందోళన కలిగించే విషయాలపై దృష్టి పెట్టకుండా ప్రశాంతమైన మనస్సుతో సాధన చేయాలి. చదువుకునే ప్రదేశం వద్ద ఎలాంటి గొడవలు, ఆటంకాలు లేకుండా చూసుకోవాలి. ధ్యాసంతా చదువుపైనే ఉండాలి.

ప్రణాళిక అవసరం..



విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలి. ఆఖరుగా వచ్చే సబ్జెక్టులతో ప్రిపరేషన్‌ను ప్రారంభించి పూర్తి చేస్తూ రావాలి. ప్రశ్నలకు జవాబులను రాసే విధానంతో మెదడులో నిక్షిప్తం అయ్యే అవకాశం ఉంటుంది.

– ఎంవీ.రామారావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల అధికారి

నిజాయితీగా శ్రమించాలి..



విద్యార్థులు నిజాయితీతో చేసే శ్రమ వృథా కాదు. అది మంచి ఫలితాలను ఇస్తుంది. నిర్దిష్ట లక్ష్యంతో, ముందు చూపుతో, పటిష్టమైన ప్రణాళికతో ప్రిపరేషన్‌ను సాగించాలి. అప్పుడే కచ్చితంగా విజేతలుగా నిలుస్తారు.

– ఎంపీ.దయాళ్, ప్రధానోపాధ్యాయుడు, మేదరబస్తీ, కొత్తగూడెం

ఆరోగ్యం జాగ్రత్త..



పరీక్షల కోసం చదివేటప్పుడు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు. ఇంతకుముందు లాగే సమయానికి తినాలి. మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. సాయంత్రం వేళ చదివేప్పుడు స్నాక్స్ తీసుకోవాలి. పండ్లు, బిస్కట్లు, పాలు తీసుకోవడం మంచిది.

– డాక్టర్ రాంకుమార్, కొత్తగూడెం


ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు





ప్రయోగాత్మకం

భద్రాచలం ఐటీడీఏ పరిధిలో యోగా తరగతులకు శ్రీకారం

భద్రాచలం: మానసిక ప్రశాంతత పంచాలని, ఆరోగ్యంపై మరింత అవగాహన పెంచాలనే ఉద్దేశంతో గిరిజన సంక్షేమ విద్యాశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆమోదంతో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమపాఠశాలల్లో యోగా తరగతులను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. భద్రాచలం ఐఏటీడీ పరిధిలోని ఆశ్రమాల్లో ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. విద్యార్థులతో యోగాసనాలు చేయిస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో జిల్లాలోని అన్ని ఆశ్రమాలు, ప్రాథమిక పాఠశాలల్లో సైతం యోగా తరగతులను నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేశారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులను మానసిక ఒత్తిడి నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, చదువుల్లో రాణించేలా గిరిజన సంక్షేమ సహాయ సంచాలకులు సీహెచ్.రామ్మూర్తి తీసుకున్న ప్రయోగాత్మక నిర్ణయం సత్ఫలితాల సాధన దిశగా సాగుతోంది. రోజువారీ తరగతుల నిర్వహణకు ఆటంకం లేకుండా ఉదయం వేళ విద్యార్థులచే యోగాసనాలు వేయిస్తున్నారు. ఇందుకోసం యోగా శిక్షకులను నియమించారు. భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహిస్తున్న యోగాసనాలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. విద్యార్థుల్లో సత్ప్రవర్తన తీసుకురావచ్చనే లక్ష్యంతో ఆశ్రమాల్లో యోగా తరగతులను ప్రారంభించారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లోని 23 ఆశ్రమ పాఠశాలల్లో ప్రతిరోజూ ఉదయం యోగా తరగతులను ఏర్పాటు చేశారు. ఏటీడీఓ జహీరుద్దీన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నివేదికను డీడీ రామ్మూర్తికి అందజేస్తున్నారు. 77 ప్రాథమిక పాఠశాలల్లో కూడా యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా జహీరుద్దీన్ తగిన ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ మంచి ఫలితాలను ఇస్తోంది.

మొత్తం ఆశ్రమ పాఠశాలలు	46
వసతి గృహాలు	18
ప్రాథమిక పాఠశాలలు	217
పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లు	21
మొత్తం విద్యార్థులు	26,143



యోగాసనాలు వేస్తూ..

మరింత దృష్టి..



ఆశ్రమాల్లో చదువుకుంటున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం యోగా తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతానికి మంచి పలితాలను ఇస్తోంది. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచనలతో ఆశ్రమాల్లో యోగాసనాలు చేయిస్తున్నాం. ఇది మంచి ఫలితాలను ఇస్తోంది.

– సీహెచ్.రామ్మూర్తి,
గిరిజన సంక్షేమ సహాయ సంచాలకులు

విజేత హైదరాబాద్

సీనియర్ బాస్కెట్‌బాల్ టైటిల్ దక్కించుకున్న రెండు విభాగాల జట్లు

పురుషుల ద్వితీయస్థానంలో రంగారెడ్డి - మహిళల రన్నరప్ మెదక్



మాట్లాడుతున్న ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంస్పోర్ట్స్: నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో మూడు రోజులుగా కొనసాగిన తెలంగాణ నాలుగో సీనియర్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో పురుషుల, మహిళల విభాగాల్లో హైదరాబాద్ జట్లే విజేతలుగా నిలిచాయి. పురుషుల ద్వితీయస్థానం రంగారెడ్డి, తృతీయస్థానం వరంగల్ జట్లు దక్కించుకున్నాయి. మహిళల ద్వితీయ స్థానంలో మెదక్, తృతీయ స్థానంలో రంగారెడ్డి జట్లు నిలిచాయి. పురుషుల విభాగం ఫైనల్స్‌లో హోరాహోరీగా తలపడిన హైదరాబాద్– రంగారెడ్డిపై 84–63 స్కోరు తేడాతో ఘన విజయం సాధించి టైటిల్‌ను సాధించింది. మహిళల ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్– మెదక్ జట్లు తలపడగా 55–21 స్కోరు తేడాతో విజయం సాధించి హైదరాబాద్ టైటిల్‌ను నెగ్గింది. పురుషుల మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్– వరంగల్‌పై 80–38 స్కోరు తేడాతో, రెండో సెమీఫైనల్‌లో రంగారెడ్డి–కరీంనగర్‌పై 96–71 స్కోరు తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి. మహిళల మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ –ఖమ్మంపై 58–04 స్కోరు తేడాతో, మెదక్–రంగారెడ్డి పై 74–64 స్కోరు తేడాతో గెలుపొంది ఫైనల్స్‌కు చేరాయి. ముగింపు కార్యక్రమానికి ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేన్ కార్యదర్శి నర్మాన్ ఐజాక్, టోర్నీ పరిశీలకులు, ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ ఎండీ.గౌస్ పాషా, బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్షులు జె.విజయసారథి, కార్యదర్శి ఎంవీ.రమణయాదవ్, రాష్ట్ర బాస్కెట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఖమ్మం డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, కార్పొరేటర్లు నాగండ్ల దీపక్ చౌదరి, కమర్తపు మురళి, పగడాల నాగరాజు, హార్వెస్ట్ స్కూల్ కరస్పాడెంట్ పి.రవిమారుత్, మానసిక వైద్యులు డాక్టర్ సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.





విజేతలుగా నిలిచిన హైదరాబాద్ మహిళల, పురుషుల జట్లు

ఇండోర్ స్టేడియం నిర్మిస్తాం: పువ్వాడ అజయ్

జిల్లా కేంద్రంలో బాస్కెట్‌బాల్ సాధనకు ఇండోర్‌స్టేడియం నిర్మిస్తామని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..కొద్ది రోజుల్లోనే స్పష్టమైన ప్రకటన చేస్తామని అన్నారు. మారుతున్న క్రీడా వనరులకు అనుగుణంగా ఇండోర్‌స్టేడియం ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర కార్యదర్శి నర్మాన్ ఐజాక్ మాట్లాడుతూ జిల్లాలో బాస్కెట్‌బాల్‌కు మంచి ఆదరణ ఉందని వివరించారు.

ఇంకెన్నాళ్లకు కమిటీ..?

- పదవుల కోసం ఎదురుచూస్తున్న టీబీజీకేఎస్ శ్రేణులు
- ఎన్నికలు జరిగి మూడు నెలలు గడిచినా నాయకత్వాన్ని ప్రకటించని వైనం
- నియామకం కోసం సీఎం ఇంటెలిజెన్స్, విజిలెన్స్ నివేదికలు తెప్పించుకున్నారని ప్రచారం

రామకృష్ణాపూర్(మంచిర్యాల జిల్లా):

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు మూడు నెలలు గడిచాయి. ఇంకా టీబీజీకేఎస్ కమిటీని నియమించలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల టీబీజీకేఎస్ బాధ్యులను హైదరాబాద్‌కు పిలిపించారు. దీంతో నాయకత్వం ఖరారైనట్టేనని అందరూ భావించారు. కానీ రాష్ట్ర రాజధానిలో పది రోజులు పడిగాపులు కాసిన టీబీజీకేస్ నాయకులను సీఎం కలువలేదు. దీంతో నిరాశతో ఇంటిబాట పట్టారు. గత నెలలో తెలుగు మహాసభల కారణంగా సీఎం కలువలేకపోతున్నారని, సభల అనంతరం కలుస్తారని కొందరు నాయకులు పేర్కొన్నారు.మహాసభలు ముగిసి పదిహేను రోజులు గడిచాయి. కానీ ఇంకా అధినేత నుంచి పిలుపు రావడంలేదు. దీంతో టీబీజీకేఎస్ శ్రేణుల్లో ఒకింత అసహనం కలుగుతోంది.



కమిటీలో కొత్త వారికి అవకాశం...?

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నూతన కమిటీలో కొత్త వారికి స్థానం కల్పించే సూచనలు ఉన్నాయని సీనియర్ నేతలు చెబుతున్నారు. రాష్ట్ర కమిటీలో పెద్దగా మార్పులు ఉండకపోయిన ఏరియా ఉపాధ్యక్ష పదవుల్లో భారీ మార్పులు ఉంటాయని అంటున్నారు. ఎమ్మెల్సీ పదవిలో ఉన్న వెంకట్రావ్ టీఆర్ఎస్‌లో చేరడంతో ఆయనకు యూనియన్ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు. ఇతర కీలక నేతలు కెంగర్ల మల్లయ్య, రాజిరెడ్డిలను మార్చే పరిస్థితులు కనిపించడం లేదని తెలుస్తోంది. కీలకమైన వీరిని పక్కన పెడితే ప్రత్యామ్నాయ నేతలెవరూ లేరు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీలోని ప్రధాన నాయకుల్ని గాకుండా ఏరియా ఉపాధ్యక్షులనే మార్చే యోచనలో అధినేత ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు ముందు చోటు చేసుకున్న పరిణామాలు, నాయకుల మధ్య పొడసూపిన విబేధాల కారణంగా ఏరియా ఉపాధ్యక్షుల ఎంపికను ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నట్లు సమాచారం. ఉపాధ్యక్ష పదవుల్లో కొత్త తరానికి అంటే యువకులకు ప్రాధాన్యత ఇచ్చే సూచనలు ఉన్నాయని అంటున్నారు.

రాజకీయ కారణాలు కూడా..?

మాజీ ఎంపీ జి.వివేక్ తన అనుచర వర్గానికి టీబీజీకేఎస్‌లో పెద్దపీట వేసేందుకు యత్నిస్తున్నారని తెలుస్తోంది. సముచిత స్థానాలు లభించేలా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఎంపీ బాల్క సుమన్ కూడా అదే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో శ్రీరాంపూర్ ఏరియాలో బాల్క సుమన్, రామగుండంలో వివేక్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి టీబీజీకేఎస్ విజయానికి కృషి చేశారు. ఈ క్రమంలోనే తమ అనుచరులకు పదవులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఇటీవల ఇతర యూనియన్ల నుంచి టీబీజీకేఎస్‌లో చేరిన వారికి సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాల క్రమంలోనే పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ జాప్యం జరుగుతోందని యూనియన్ నేతలు పేర్కొంటున్నారు.

మందమర్రి నుంచి ఫిర్యాదు...

టీబీజీకేఎస్ సంస్థలోని 9 ఏరియాల్లో గెలవగా, మందమర్రి, భూపాలపల్లిలో మాత్రం ఓడిపోయింది. దీనిపై కొందరు నాయకులు సీఎంకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మొన్నటి వరకు ఉపాధ్యక్షులుగా ఉన్న నాయకుడితో పాటు గతంలో ఈ పదవికి పోటీ పడిన పార్టీ నాయకుడి పరస్పర విభేదాల వల్లే యూనియన్ ఓటమికి దారితీసిందన్నది ఫిర్యాదులో పేర్కొనట్లు సమాచారం. ఏదేమైనా టీబీజీకేఎస్ కమిటీ నియామకంలో జాప్యం చేయకుండా సీఎం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఇంటెలిజెన్స్, విజిలెన్స్ నివేదికల ఆధారంగా..

టీబీజీకేఎస్ కమిటీ కూర్పు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ఇంటెలిజెన్స్, విజిలెన్స్ శాఖల నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. ఎన్నికల నాటి నుంచి ఇప్పటి వరకు అన్ని ఏరియాల్లో ఉన్న వాస్తవ పరిస్థితిని నివేదికల ఆధారంగా పరిగణనలోకి తీసుకుంటారని సీనియర్లు చెబుతున్నారు. పైరవీలు చేసే నాయకులు, పనుల కోసం కార్మికుల నుంచి డబ్బులు తీసుకున్న నేతలపై సీఎం కేసీఆర్ ఆగ్రహంగా ఉన్నవిషయం తెలిసిందే.

లక్ష్యసాధనకు సమష్టిగా సాగాలి

డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్



ప్రణాళిక మ్యాప్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్లు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సింగరేణి డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్ సూచించారు. గురువారం ఆర్జీ–2 ఏరియా జీఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలో ప్రస్తుతం చేరుకున్న లక్ష్యాలు, ఇంకా చేరుకోవాల్సిన లక్ష్యాలను వారు అధికారులతో చర్చించారు. ఆర్థిక సంవత్సరం చివరినాటికి వంద శాతం ఉత్పత్తి సాధించేలా ముందుకు సాగాలన్నారు. ఓసీపీ–3లో నూతనంగా వచ్చిన భారీ యంత్రాల పనితీరు, భూగర్భగనుల్లో ఇటీవల కొనుగోలు చేసిన ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాల పనితీరు తెలుసుకున్నారు. సంస్థలోనే మెగా ఓసీపీగా రూపాంతరం చెందిన ఓసీపీ–3 ప్రాజెక్టులో అదేస్థాయిలో ఉత్పత్తి సాధించాలన్నారు. ఈసమావేశంలో ఆర్జీ–2 జీఎం విజయబాబు, అధికారులు పాల్గొన్నారు.

ఇల్లెందు సీహెచ్‌పీకి రూ. లక్ష ప్రోత్సాహకం

ఇల్లెందుఅర్బన్(భద్రాద్రి కొత్తగూడెం):

సింగరేణి ఇల్లెందు ఏరియా సీహెచ్‌పీ వార్ఫ్‌లోడింగ్ కార్మికులు డిసెంబర్ నెలలో 100 రేక్‌ల బొగ్గును రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే రికార్డు సృష్టించారు. సుమారు 4 లక్షలకు పైగా టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా రవాణా చేశారు. సీహెచ్‌పీ కార్మికుల కష్టాన్ని గుర్తించిన సంస్థ సీఎండీ శ్రీధర్ సీహెచ్‌పీ కార్మికులకు రూ.లక్ష నగదు ప్రోత్సాహాన్ని ప్రకటించారు. ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీ నారాయణ, ఎస్వోటుజీఎం మల్లెల సుబ్బారావు, సీహెచ్‌పీ డీఈ క్రిష్టఫర్, క్వాలిటీ అధికారి పాషా కార్మికులను అభినందించారు.

ఉత్పత్తి సామర్థ్యం పెంచాలి

కోల్‌బెల్ట్ (భూపాలపల్లి జిల్లా):

ఏరియాలోని భూగర్భగనుల్లో ఉత్పత్తి సామర్థ్యం పెంచాలని సింగరేణి డైరెక్టర్‌లు భాస్కర్‌రావు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు), చంద్రశేఖర్ (ఆపరేషన్స్) ఆదేశించారు. భూపాలపల్లి జీఎం కార్యాలయంలో గురువారం జనరల్ మేనేజర్ పి కొండయ్య అధ్యక్షతన నిర్వహించిన ఏరియాస్థాయి సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. గత నెలలో కేటీకే–1లో 71 శాతం, కేటీకే –5లో 64 శాతం, కేటీకే–6లో 63 శాతం, కేఎల్‌పీలో 56 శాతం మాత్రమే ఉత్పిత్తి సాధించారంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. 2016 డిసెంబర్‌తో పోల్చితే తక్కువగా నమోదు చేయటం సరికాదన్నారు. మార్చి, ఏప్రిల్ నాటికి కొత్తవి 20 ఎస్‌డీఎల్ యంత్రాలను అందించేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం ఈ ఆర్థిక సంవత్సరంలో గడచిన 9 మాసాల్లో బొగ్గు ఉత్పత్తి శాతంను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు ప్రత్యేక ఇన్సెంటీవ్‌ను అమలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్‌లు సూచించారు. ఈసమీక్షలో ఎస్ఓటుజిఎం పద్మనాభరెడ్డి, గ్రూపు ఆఫ్ ఏజంట్‌లు వెంకట్రామిరెడ్డి, రఘుపతి, టీవిరావు, గనుల మేనేజర్‌లు డానీల్ కుమార్, విజయప్రసాద్, గోపాల్‌సింగ్, రవీంద్రనాథ్ ఠాకూర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

సింగరేణి(కొత్తగూడెం): గత నెల 23,24 తేదీలలో హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థినులు అత్యంత ప్రతిభ కనబరిచారు. జాహ్నవి బంగారు పతకాన్ని, పి.మౌనిక, బి అశ్విని కాంస్య పతకాలు సాధించారు. కె నిఖిత వెండి పతకాన్ని , కె బసీద, బి. అశ్విని, పి మౌనిక కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. పోటీలకు చీఫ్ జడ్జిగా వ్యవహరించిన వరల్డ్ ఛీప్ కరాటే కోచ్ వైన్ మెక్ డోనాల్డ్(ఆస్ట్రేలియా) చేతుల మీదుగా పతకాలను అందజేశారు. విద్యార్థినులను, కరాటే కోచ్ ఎం లతను, కళాశాల కరస్పాడెంట్ ఎం రాంనారాయణ, ప్రిన్సిపాల్ ఎం శైలజార్ఘూన్సీ, వ్యాయామ అధ్యాపకురాలు సావిత్రి, శిక్షకుడు రామస్వామి అభినందించారు.

అలరించిన బొమ్మల కొలువు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): త్వరలో జరగనున్న మేడారం జాతరను పురస్కరించుకుని భూపాలపల్లి సింగరేణి లేడీస్ క్లబ్ ఆద్వర్యంలో గురువారం సాయంత్రం మంజూర్ నగర్ బంగ్లాస్ ఏరియాలో బొమ్మల కొలువు నిర్వహించారు. వనదేవతలు కొలువుదీరినట్లుగా తీర్చిదిద్దారు. సేవా అధ్యక్షురాలు పి క్రిష్ణవేణి కొండయ్య, లేడీస్ క్లబ్ కార్యదర్శి సుజాత రఘుపతి, ఉమా భాస్కర్‌రావు, పద్మ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




దేవతల విగ్రహాల వద్ద అతిథులు




బొమ్మల కొలువులో ఏర్పాటు చేసిన బొమ్మలు

మినీ FOCUS సాక్షి
శుక్రవారం జనవరి | 5 | 2018







అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.


విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.



వెండితెర



తెలుగు:

ఆక్సిజన్: మహేశ్వరి, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), **లచ్చి:** విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). **జవాన్:** దుర్గా, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), **ఖాకీ:** శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), **సప్తగిరి ఎల్ఎల్బీ:** శ్రీపూర్ణ (కొత్తగూడెం), **గృహం:** వేణుగోపాల్ (పాల్వంచ), **లండన్ బాబులు** శాంతి, (పాల్వంచ), **తొలి పరిచయం:** పరమేశ్వరి (కొత్తగూడెం)

దుమ్ము దుమారం

పాల్వంచ: కొత్తగూడెం నుంచి పాల్వంచ వరకు జరుగుతున్న జాతీయ రహదారి రోడ్డు పనుల కారణంగా విప రీతమైన దుమ్ములేస్తోంది. రోడ్డు కోసం యాష్ మిక్సింగ్ కంకర పోయడంతో వెనుక వచ్చే వాహనాలకు ఏమీ కనపడని దుస్థితి. ఇల్లెందు క్రాస్ రోడ్ నుంచి పెద్దమ్మ గుడి వరకు సుమారు పది కిలోమీటర్ల మేర ఇదే పరిస్థితి. భారీ వాహనం వెనుక వెళ్లే వాహనాదారులకు ప్రాణ సంకటంగా మారింది. అధికారులు కనీసం ఎప్పటికప్పుడు నీళ్లు చల్లించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



Zone Guide

రేపు 'గూడెం'లో సంగీత విభావరి

కొత్తగూడెంటౌన్: పట్టణ పరధిలోని పోస్టాఫీస్ సెంటర్లోని సింగరేణి బాలికల పాఠశాలలో శనివారం సాయంకాలం హైదరాబాద్కు చెందిన సినీ ఆర్కెస్ట్రాతో సంగీత విభావరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గాయకులు, సంగీతం మాస్టర్ అలిపిరెడ్డి ఉదయభాస్కర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

పాల్వంచరూరల్: మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లిలోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. అధ్యక్షుడిగా శ్రీపాద సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడిగా బస్వపాత్రుడి తిరుపతి, ఉపాధ్యక్షులుగా బోల్లోజు బ్రహ్మం, సంగోజు వెంకటేశ్వర్లు, ఆరుద్ర ముత్తిలింగం, ప్రధానకార్యదర్శిగా దోనోజు భద్రాచారి, సహాయకార్యదర్శులుగా ఎ.కాశయ్య, లలిత, కోశాధికారిగా దీగూట్ల సత్యనారాయణ, ప్రచారకార్యదర్శులుగా గుగ్గిళ్ల శ్రీలత, దేవరకొండ యామిని, దీగూట్ల శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఆకారపు లక్ష్మణాచారి, కల్లూరి ప్రదీప్, కాసర్ల బీబీనాంచారమ్మ, సతీష్, పమ్మిచారి, రత్నచారిలతోపాటు మరో ఎనిమిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఆలయానికి సిమెంట్ బల్లల వితరణ

కొత్తగూడెంటౌన్: స్థానిక విద్యానగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి లయన్స్ క్లబ్ విద్యానగర్ అధ్యక్షుడు చంద్రా మధుసూదన్రావు ఆధ్వర్యంలో ఆలయానికి సిమెంట్ బల్లల వితరణగా అందజేశారు. రూ.5 వేల విలువైన రెండు సిమెంట్ బల్లలను ఆయన అందజేశారు. కోనేరు నాగేశ్వరరావు, పాలగుడు గోవర్ధన్, రెడ్డం తులసిరెడ్డి పాల్గొన్నారు.

జనసేన కార్యకర్త సైకిల్ యాత్ర

జూలూరుపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం మాచినేనిపేట తండా గ్రామ పంచాయతీ జేత్యాతండాకు చెందిన జనసేన పార్టీ కార్యకర్త లకావతు రమేష్ గురువారం సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టాడు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ అధికారంలోకి రావడంతోపాటు, పవన్ కళ్యాణ్ సీఎం కావాలని కోరుతూ ఆ పార్టీ కార్యకర్త రమేష్ సైకిల్ యాత్రకు పూనుకున్నాడు. జేత్యా తండా నుంచి ప్రారంభమైన సైకిల్ యాత్ర హైదారాబాద్లోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం వరకు కొనసాగనున్నదని, రాత్రికి ఖమ్మం చేరుకోనున్నట్లు తెలిపాడు. ఈ నెల 7వ తేదీ నాటికి హైదారాబాద్కు చేరుకోన్నట్లు ఆయన తెలిపాడు.

ఈపాస్తో అక్రమాలకు చెక్

జూలూరుపాడు: రేషన్ దుకాణాల్లో నిత్యావసర వస్తువులను ఈపాస్ విధానంతో పంపిణీ చేయడం వల్ల అక్రమాలకు చెక్ పడుతుందని తహసీల్దార్ జక్కని స్వర్ణ తెలిపారు. గురువారం కొమ్ముగూడెం రేషన్ దుకాణంలో ఈ పాస్ విధానంతో సరకులు పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ స్వర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సర్పంచ్ భూక్యా జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ మౌళిక, రేషన్ డీలర్లు భూక్యా పద్మ, బాబూలాల్, గలిగె చంటి, బి.వీరన్న పాల్గొన్నారు.

జూనియర్ లైన్మన్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

కొత్తగూడెంటౌన్: జూనియర్ లైన్మెన్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు వాగ్దేవి కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు కోచింగ్ సెంటర్ డైరక్టర్ ఎం. రమేష్బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మధ్యాహ్న వర్కర్ల పొట్టగొట్టొద్దు: బీజేపీ

కొత్తగూడెంఅర్బన్: మధ్యాహ్న భోజన నిర్వాహణ బాధ్యతతను అక్షయపాత్రకు అప్పగించి వర్కర్ల పొట్ట గొట్టొద్దని బీజేపీ పట్టణ అధ్యక్షుడు యేర్రా కామేష్ అన్నారు. మధ్యాహ్న భోజనం పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకు గురువారం పట్టణంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించారు. ఈ సందర్భంగా యేర్రా కామేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న కార్మికుల పొట్టలు కొట్టేందుకు ప్రయత్నిస్తున్న అక్షయపాత్రను అడ్డుకుంటామని హెచ్చారించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎస్కె.జేతుల్లాబి, ఎండి.మౌలాలి, ఎస్.ఫాతీమా, కె.లక్ష్మీ, ఎండి. జుబేదాబేగం, మల్లేష్, ఆదిమూల రాములు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితా నుంచి తొలగించాల్సిందే..

జూలూరుపాడు: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకూ ఆందోళన కొనసాగుతుందని జై ఆదివాసీ యువశక్తి మండల అధ్యక్షుడు కాలం నరసింహారావు స్పష్టం చేశారు. గురువారం పడమటనర్సాపురంలో ఆదివాసీలతో ఆ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆ సంఘం ప్రధానకార్యదర్శి ముక్తి రమేష్బాబు, కోశాధికారి పూనెం సూరయ్య, కార్యదర్శి ఇరప రామారావు, నాయకులు మోహాన్బాబు, వాడే వీరస్వామి, ఈసం వెంకటేశ్వర్లు, రాము, పద్దం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో అడ్డాల్లో వివరాలు నమోదు చేయాలి

వన్ టౌన్ సీఐ కుమారస్వామి

కొత్తగూడెంఅర్బన్: ఆటో అడ్డాల డ్రైవర్లు తప్పని సరిగా వివరాలు నమోదు చేయాలని వన్ టౌన్ సీఐ కుమారస్వామి అన్నారు. గురువారం వన్టౌన్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం స్టేషన్లో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.కార్యక్రమంలో వన్ టౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వాముల ఇరుముడి

పాల్వంచరూరల్: మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో గురువారం అయ్యప్ప స్వాముల ఇరుముడిపూజలు నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎడవల్లికృష్ణ పూజలో పాల్గొన్నారు. శబరియాత్రకు బయలుదేరిన అయ్యప్పస్వాముల అన్నదాన కార్యక్రమానికి ఎడవల్లి వితరణ చేశారు.



పడిపూజలో పాల్గొన్న ఎడవల్లికృష్ణ

నిధులు ఖర్చు చేయడంలో జాప్యం

పాల్వంచ: వెనుక బడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం విడుదల చేసిన నిధులును ఖర్చు చేయడంలో జాప్యం చేస్తున్నారని అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు కాల్వ ప్రకాష్రావు అన్నారు. గురువారం సంఘ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నాయకులు సోమయ్య, విజయ కుమార్, ప్రసాద్, మోహన్ దాస్, రామారావు, కాంతారావు, సాగర్, దీనరాజు, సుందర్రావు, రాజారావు,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసం చేస్తున్న కేసీఆర్

ఎంఎస్పీ జాతీయ నాయకుడు మదార్ సాహెబ్

జూలూరుపాడు: దళిత, బహీన వర్గాలను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్కు పాలించే హక్కు లేదని మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్పీ) జాతీయ నాయకుడు ఎస్కే.మదార్ సాహెబ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంఆర్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. బస్టాండ్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్లో ఎంఆర్పీఎస్ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసన దీక్షకు ఎంఎస్పీ జాతీయ నాయకులు మదార్ సాహెబ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం రాజ్యాంగ బద్ధంగా మందకృష్ణ మాదిగ ఉద్యమాలు చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. నిరసన దీక్షకు కాంగ్రెస్ వైరా నియోజక వర్గ నాయకులు లకావతు గిరిబాబు, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎంఎల్) ఎన్డీ మండల కార్యదర్శి వై.గోపాల్రావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెంగల గురునాథం, మండల అధ్యక్షుడు సిద్దెల వెంకన్న, నాయకులు దామెర్ల సుధాకర్, గార్లపాటి క్రిష్ణ, చెంగల కృష్ణారావు, కిన్నెర నరసింహారావు, ఉబ్బపల్లి ప్రభాకర్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

పాల్వంచరూరల్: మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలోని1,2,3 వార్డుల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిచ్యా, గ్రామ కార్యదర్శి ప్రభుదాస్, ఉపసర్పంచ్ కొత్తకృష్ణ, చిన్నంశెట్టి లక్ష్మినర్సయ్య,రావూరి విజయ,పగిడిపల్లి స్వరాజ్యలక్ష్మి,గాలి ఉప్పలమ్మ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తిచేయండి

సుజాతనగర్: మరుగుదొడ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని సుజాతనగర్ సర్పంచ్ వేములపల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి స్వప్న, హెల్త్ సిబ్బంది నాగమణి, సెర్ప్ సీసీ భారతమ్మ, పంచాయతీ సెక్రటరీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్ఓకు 104 సిబ్బంది శుభాకాంక్షలు

పాల్వంచ: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కె.దయానంద స్వామికి 104 ఉద్యోగుల సంఘం నాయకులు గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 104 ఉద్యోగల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్, ఉపాధ్యక్షులు సిహెచ్. ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి.కోటేశ్వరరావు, సిబ్బంది రమేష్, రమాదేవి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అసాధ్యం

కొత్తగూడెంటౌన్: 23 ఎళ్లుగా ఎస్సీ వర్గీకరణ పేరుతో ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని అది అసాధ్యమని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ అన్నారు. గురువారం మేదరబస్తీలో మాల మహానాడు కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు యండా సంతోష్కుమార్ అధ్యక్షతను జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాయి, కిరణ్, శ్రీను, రాము, కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

తోగ్గూడెంలో దోమ తెరల పంపిణీ

పాల్వంచరూరల్: మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో ఒడిస్సా క్యాంప్లోని గిరిజనులకు జగన్నాథపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం దోమతెరలను 246మందికి ఎంపీడీఓ కె.ధన్సింగ్ పంపిణీ చేశారు. జగన్నాథపురం పీహెచ్సీ డాక్టర్ కె.శ్రీదేవి, ఈఓఆర్డీ రామశాస్త్రి, హెల్త్ సూపర్వైజర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio m_1: m_2 are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points A(x_1, y_1) and B (x_2, y_2) are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices A(x_1, y_1), B(x_2, y_2) and C(x_3, y_3) are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$
- Area of ΔAOB with vertices A(x_1, y_1), B (x_2, y_2) and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $=\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s=\frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = m_1: m_2
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB\Rightarrow\frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB\Rightarrow\frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore(5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\left(\frac{\frac{x}{2}+x+1}{2}\right)=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\left(\frac{\frac{y+1}{2}+y-3}{2}\right)=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB = $\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$ underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}\left|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)\right|$$

$$=\frac{1}{2}\left|0(0-2)+3(2-0)+0(0-0)\right|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is: $=\frac{1}{2}\left|x_1y_2-x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y)
since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$

$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$

$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్, పెర్కకొండారం. నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపోడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజి 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజి 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం
8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్
9. పరాశురుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజి 3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ఎనిమేలియా
14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపోడ 3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపోడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపోడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపోడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758 3) 1859 4) 1885
21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్ 2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్ 3) ఆచార్య మహేశ్వరి 4) టి.ఎస్. వెంకట్రామన్
22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం 2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం 3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్
27. **MMR (Measles, Mumps, and Rubella)** వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా 2) క్షయ బాక్టీరియా 3) అల్సర్ బాక్టీరియా 4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్‌సన్, మేయర్ 2) ఫ్లోరి, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్ఫిజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం 2) శరీర ధర్మ శాస్త్రం 3) అణుజీవ శాస్త్రం 4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్ c) ఎల్లాప్రగడ సుబ్బారావు d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్ iii) పోలియో వ్యాక్సిన్ iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
    1) నెమేమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రొనాల్డ్ రాస్ b) వాట్సన్, క్రిక్ c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్ d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968 iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్ b) చార్లెస్ లయెల్ c) మాల్థస్ d) రుడాల్ఫ్ విర్కోవ్
    గ్రంథం
    i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్ iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి 2) టి.ఎస్. వెంకట్రామన్ 3) బీర్బల్ సహానీ 4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్కోవ్ 2) థియొడర్ ష్వాన్ 3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం **HCl** లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజి
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా 2) ఆర్థ్రోపోడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్ 2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్ 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి








ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?



ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు-వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.

సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

సత్తాచాటిన ఉమ్మడి జట్లు

లీగ్ మ్యాచ్‌లలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల జట్ల విజయం

సూపర్‌బజార్(కొత్తగూడెం): స్థానిక ప్రకాశం స్టేడియంలో జి.వెంకటస్వామి(కాకా) మెమోరియల్ టీ 20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో రెండో రోజు గురువారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా జట్లు తమ ప్రత్యర్థి జట్లయిన మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా జట్లపై విజయం సాధించాయి. మొదట జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ క్రీడాకారులను పరిచయం అనంతరం మ్యాచ్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ జిల్లా గౌరవ కార్యదర్శి చేకూరి వెంకట్, క్రికెట్ కోచ్ సన్నీ సోబర్స్ పాల్గొన్నారు.

10 వికెట్ల తేడాతో భద్రాద్రి కొత్తగూడెం జట్టు ఘన విజయం

రెండో రోజు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జట్ల మధ్య ఉదయం జరిగిన తొలి మ్యాచ్‌లో భద్రాద్రి కొత్తగూడెం జట్టు మహబూబాబాద్ జట్టుపై 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్‌ను ఎంచుకున్న మహబూబాబాద్ జిల్లా జట్టు 9.5 ఓవర్లలోనే 79 పరుగులు చేసి ఆలౌటైంది. ఈ జట్టులో హరీష్ మాత్రమే 42 పరుగులు సాధించగా మిగిలిన వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బౌలర్లలో సుధీర్ కుమార్ 11/3 రాజ్‌కుమార్ 18/2 వికెట్లు, అజయ్ యాదవ్ 06/2 వికెట్లు తీసుకున్నారు. 80 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు ఆరు ఓవర్లలో వికెట్ నష్ట పోకుండా అలవోకగా 80 పరుగులు చేసి విజయం సాధించారు. జట్టు కెప్టెన్ డేవిడ్ రిచర్డ్స్ 17 బంతులో 34 పరుగులు, సాయికుమార్ 19 బంతుల్లో 44 పరుగులు చేసి జట్టును విజయపథంలో నడిపించారు.

ఎనిమిది వికెట్ల తేడాతో ఖమ్మం జిల్లా జట్టు విజయం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీవీకే

గురువారం మధ్యాహ్నం జరిగిన ఖమ్మం–సూర్యాపేట జట్ల మధ్య జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో ఖమ్మం జిల్లా జట్టు 8 వికెట్ల తేడాతో సూర్యాపేట జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన సూర్యాపేట జట్టు 20 ఓవర్లలో 119 పరుగులు చేసింది. ఈ జట్టులో సత్య 31, బి.అనీల్ 23 పరుగులు సాధించారు. ఖమ్మం జిల్లా జట్టు బౌలర్లలో రాజశేఖర్ 21/3, అభిలాష్ 14/2, 24/2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం 120 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ఖమ్మం జిల్లా జట్టు 17.2 ఓవర్లలో 123 పరుగులు సాధించి విజయాన్ని అందుకుంది. జట్టులో నారాయణ 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా జీవన్ 5 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.



బ్యాటింగ్ చేసున్న సూర్యాపేట జట్టు క్రీడాకారులు..

జాతీయ క్రీడలకు అనువుగా జయశంకర్ మైదానం

కొత్తగూడెం ఏరియా జీఎం రమణమూర్తి



బహుమతులు అందజేస్తున్న రమణమూర్తి

కొత్తగూడెం(సూపర్‌బజార్): జాతీయ క్రీడా పోటీల నిర్వాహణకు అనుగుణంగా రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా మైదానాన్ని తీర్చిదిద్దుతున్నామని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కెవి రమణమూర్తి అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపీయన్‌షిప్ పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇదే మైదానంలో రాష్ట్ర, జాతీయ స్థాయి, కోల్ ఇండియా పోటీలు కూడా నిర్వహించే విధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం షాలెంరాజు, డివైజీఎం (పర్సనల్) డి.సాల్మన్‌రాజు, డివైజీఎం(సివిల్) సూర్యనారాయణ, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, రుద్రంపూర్ సర్పంచ్ గొగ్గెలలక్ష్మి, టీఆర్ఎస్ నాయకులు ఎండీ రజాక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్‌లో 350 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు అసోసియేషన్ కార్యదర్శి కె.మహీధర్ తెలిపారు. ఎంపికలను కన్వీనర్ శివకుమార్, సింధు, స్టెల్లా , అసోసియేషన్ ప్రతినిధులు నాగేంద్ర, ప్రదీప్ కుమార్, మైకేల్‌జాక్స్, కె.విజయలక్ష్మీ, సునందాకోరి, రాము, మల్లిఖార్జున్, భవానీలు పర్యవేక్షించారు. అదేవిధంగా ఈ నెల 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా బాలురు, బాలికల జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియోషన్ కార్యదర్శి కె.మహీధర్ పర్యవేక్షణలో ఎంపిక చేశారు.

ఖర్చు తక్కువ..లాభాలు ఎక్కువ

- ఆయిల్‌ఫెడ్ డీవో రాజశేఖర్ రెడ్డి
- పామాయిల్ సాగుపై రైతులకు శిక్షణ



మాట్లాడుతున్న డివిజనల్ అధికారి రాజశేఖర్ రెడ్డి

అశ్వారావుపేటరూరల్: పామాయిల్ పంట సాగుకు ఖర్చు తక్కువ లాభాలు ఎక్కువగా ఉంటాయని నర్సరీ డివిజనల్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామంలో గురువారం 'ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై సాగు పద్ధతులను వివరించారు. ప్రతి పంటకు పెట్టుబడులు తప్పవని కాని పామాయిల్‌కు పెట్టుబడులు తక్కువగా ఉండి లాభాలు అధికంగా ఉండటమే దీని ప్రత్యేకతన్నారు. పామాయిల్ సాగుకు ఈ ప్రాంతంలోని భూములు అనుకూలంగా ఉంటాయని దీని దృష్టిలో పెట్టుకొని రైతులంతా సాగుకు ముందుకు రావాలన్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అధిక ప్రాంతాల్లోనే పామాయిల్ సాగు ఉందని, ఆయా ప్రాంతాల్లోని రైతులు తక్కువ సమయంలో ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. సేంద్రీయ ఎరువుల వాడకం వలన మరింత ప్రయోజనంగా ఉంటుందన్నారు. సమావేశంలో దమ్మపేట ఏరియా అధికారి ప్రవీణ్‌రెడ్డి, శిక్షణ అధికారి రాధాకృష్ణ, హెచ్‌ఈవో ఈశ్వర్, ఎంపీటీసీ సభ్యురాలు మొడియం తిరుపతమ్మ, రైతులు నారం దేవేంద్రుడు, పొట్టా వెంకటేశ్వరరావు, ఆయిల్‌ఫెడ్ సిబ్బంది ఎస్ఎస్‌వీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ప్రత్యేక ప్రణాళిక

జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

కొత్తగూడెం: జిల్లా కేంద్రంలో 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను పక్కా ప్రణాళికతో చేపట్టి జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహనుమంతు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేడుకలపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేడుకలు జరిగే ప్రగతి మైదాన్‌ను తీర్చి దిద్దాలని పోలీసు, ఆర్అండ్‌బీ శాఖల అధికారులను ఆదేశించారు. నిర్వహణ అధికారిగా కొత్తగూడెం తహసీల్దార్ అశోకచక్రవర్తిని నియమించినట్లు చెప్పారు. స్టాల్స్ నిర్వహణ, మైక్ ఏర్పాట్లు, జాతీయ సమైక్యతను ఇనుమడింపచేసేలా సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించాలని అన్నారు. ఆరోజు ఉదయం 8.45గంటల లోపు స్టేడియంకు చేరుకోని జాతీయ పతాకావిష్కరణలో పాల్గొనాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. పోలీసుల మార్చ్‌పాస్ట్ అనంతరం ప్రశంసా పత్రాల బాధ్యతను జిల్లా రెవెన్యూ అధికారి కిరణ్‌కుమార్ అప్పగించినట్లు తెలిపారు. ప్రతిశాఖ నుంచి ఉత్తమ సేవలు అందించిన సిబ్బంది జాబితాను తయారు చేయాలన్నారు. వికలాంగులు, లబ్దిదారులు, రైతులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆస్తుల పంపిణీకై సంబంధిత సంక్షేమ శాఖలు సిద్ధం చేసుకోవాలన్నారు. వచ్చే వారికి తాగునీరు, పారిశుధ్యం సౌకర్యాలకు ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించ వలసిన బాధ్యత మున్సిపాలిటీ శాఖ వారిదన్నారు. జిల్లా ప్రగతిని ప్రజలకు తెలియజేసేందుకు శాఖల వారిగా నివేదికను తయారు చేసి జిల్లా పౌరసంబంధాల అధికారికి ఈనెల 10వ తేదీ లోపు పంపించాలని పేర్కొన్నారు.

సమావేశంలో రెవెన్యూ అధికారి కిరణ్‌కుమార్, డీఆర్‌డీవో జగత్‌కుమార్‌రెడ్డి, డీఎస్పీ ఎం అలీ, ఇతర శాఖల జిల్లా అధికారులు పేర్కొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న రామయ్య

మొక్కలతోనే భావితరాలకు భవిష్యత్

వనజీవి పద్మశ్రీ డా.రామయ్య

బూర్గంపాడు: మొక్కలు నాటి వాటిని సంరక్షించుకుంటేనే భావి తరాలకు భవిష్యత్ ఉంటుందని వనజీవి పద్మశ్రీ డా.రామయ్య అన్నారు. మండల పరిధిలోని సోంపల్లి పాఠశాలను గురువారం రామయ్య దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మానవ మనుగడ మొక్కలపై ఆధారపడి ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మొక్కల పెంపకంలో సోంపల్లి పాఠశాలను ఇతర పాఠశాలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వనజీవి దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ కె.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హలో సాక్షి..

అశ్వారావుపేట	9848264234
అశ్వారావుపేట రూరల్	9441167892
దమ్మపేట	9908037645
ములకలపల్లి	9666359181
చండ్రుగొండ	9441421611
అన్నపురెడ్డిపల్లి	9704600971

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

మన అశ్వారావుపేట

శుక్రవారం | జనవరి | 5 | 2018



సమస్యలు ఎవరికి చెప్పాలి?

దమ్మపేట మండల పరిషత్ సమావేశంలో ఎంపీటీసీ సభ్యుల అసహనం

దమ్మపేట:

మూడు నెలలకొ సారి జరిగే మండల పరిషత్ సమావేశాలకు కూడా అధికారులు హాజరు కావడం లేదు. సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అల్లం వెంకమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వారు పద్ధతి మార్చుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశాలకు తరచూ గైర్హాజర్ అవుతున్న అధికారులపై చర్యలు తీసుకోవడానికి ఎందుకు ఉపేక్షిస్తున్నారని వారు ప్రశ్నించారు. గ్రామాల్లో మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించి, మరుగుదొడ్ల నిర్మాణాలు చేద్దామన్నారు.., తీరా మరుగుదొడ్ల నిర్మాణాలు చేసుకున్న వారికి బిల్లులు చెల్లించడం లేదని పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు అసహనం వ్యక్తం చేశారు.

ఆటోస్టార్టర్లు తొలగించాలి:

ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో రైతులు తమ మోటార్లకు అమర్చిన ఆటో స్టార్టర్లను వెంటనే తొలగించుకోవాలని, ఈ విషయంలో ప్రజాప్రతినిధులు సహకరించాలని ట్రాన్స్‌కో ఏఈ జల్లిపల్లి మహేష్ సమావేశంలో కోరారు. అలా తీసివేయని పక్షంలో రైతులపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అశ్వారావుపేటలో 220 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే ఈ రెండు మండలాల్లో విద్యుత్ సమస్యే ఉండదని తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ ఎం భద్రకాళి, ఎంపీడీఓ చిట్యాల సుభాషిణి, వైస్ ఎంపీపీ మడిపల్లి శ్రీనివాసరావు, ఈఓఆర్‌డీ ఆర్‌సీహెచ్ నాగేశ్వరరావు, పశువైద్యాధికారి డాక్టర్ మన్యం రమేష్‌బాబు, ఆర్టీసీ ఏడీసీ కేవీ రావు, ఏటీడీఓ లక్ష్మణ్‌బాబు, పలువురు ఎంపీటీసీ సభ్యులు దారా రోహిణి, జలగం శ్రీనివాసరావు, పోతిరెడ్డిపల్లి వెంకటేశ్వరరావు, పులిచర్ల కనకరత్నం, పూనెం తిరుపతమ్మ, వగ్గెల సుశీల, సోయం బాలరాణి, గంటా వెంకటేశ్వరరావు, బాలస్వామి, పలువురు సర్పంచ్‌లు హాజరైయ్యారు. ఈ సమావేశానికి మొత్తం 23 శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా.. సమావేశం ప్రారంభ సమయానికి 12 శాఖల అధికారులు హాజరైయ్యారు.



మాట్లాడుతున్న ఎంపీపీ అల్లం వెంకమ్మ

స్పందన కరువు

అన్నపురెడ్డిపల్లి: మండలంలో నిర్వహిస్తున్న గ్రామ సభలకు ప్రజల నుంచి స్పందన కనిపించడం లేదు. గురువారం మర్రిగూడెం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పద్దం శ్రీను అధ్యక్షతన జరిన గ్రామ సభలకు స్పందన కన్పించలేదు. అధికారులే సభ నిర్వహించుకోవడం గమనార్హం. గ్రామ సభలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

న్యూస్‌బాక్స్

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీలలిత

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని తిరుమలకుంట పంచాయతీలోని గ్రామాలన్నీ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ దీవి శ్రీలలిత అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో వద్ద గురువారం జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛ భారత్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మరుగుదొడ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధి జరగాలంటే ప్రతి ఒక్కరూ ఇంటి, నీటి పన్నులను సకాలంలో చెల్లించాలని, వందశాతం పన్ను వసూలు సహకరించాలని కోరారు. సమావేశంలో ఈఓఆర్డీ దేవరాజ్, కార్యదర్శి మహాదేవ గోపి, వార్డు మెంబర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బెంచీల వితరణ

అశ్వారావుపేట: అశ్వారావుపేట, పేరాయిగూడెం గ్రామాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలలకు స్థానిక పేపర్‌మిల్ యాజమాన్యం గురువారం బేంచీలను వితరణ చేశారు. స్థానిక పేరాయిగూడెం పంచాయతీ నెహ్రూనగర్ పాఠశాలకు 20, బీసీ కాలనీ పాఠశాలకు 40, అశ్వారావుపేట పంచాయతీ వాల్మీకివీధి పాఠశాలకు 20, నందమూరి నగర్ పాఠశాలకు 20 బెంచీలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమాల్లో ఎంఈఓ పి.కృష్ణయ్య, పేరాయిగూడెం సర్పంచ్ నార్లపాటి సత్యవతి, సీఆర్‌పీ ప్రభాకరాచార్యులు, ఆయా పాఠశాలల సిబ్బంది ఉన్నారు.

నవ సమాజ స్థాపనలో విద్యార్థులే కీలకం

ములకలపల్లి: సమాజ స్థాపనలో విద్యార్థులే కీలకమని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గజ్జెల సందీప్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పూసుగూడెం పాఠశాలలో విద్యార్థి మేలుకో.. అనే అంశంపై విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి చదువుకునే ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టి.జేఏసీ జిల్లా కోచైర్మన్ ఎస్‌కె.నభీసాహెబ్, నాయకులు వినోద్, వీరు, కస్తురి మహేష్ పాల్గొన్నారు.

ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర

చండ్రుగొండ: మండలంలోని మద్దుకూరు గ్రామంలో కొలువై ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర గురువారం ముగిసింది. ఆదివాసీల ఆరాధ్యదైవం సమ్మక్క సారలమ్మ జాతరను ఇక్కడ రెండేళ్లకు ఒకసారి నిర్వహించడం ఆనవాయితి. ముగింపు సందర్భంగా అమ్మవార్లకు అటవీ ప్రాంతం నుంచి సరుగులు తీసుకువచ్చి సమర్పించారు. వందలాది మంది భక్తులు తమ మొక్కలు తీర్చుకున్నారు.

విద్యా సామర్థ్యాన్ని పెంచాలి

అశ్వారావుపేట: ప్రతి విద్యార్థిలో విద్యాప్రమాణాలు పెంచాలని ఎంఈఓ పి.కృష్ణయ్య, అశ్వారావుపేట కాంప్లెక్స్ హెచ్‌ఎం శంకర్ సూచించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలగొద్దు..



మాట్లాడుతున్న సీఐ అబ్బయ్య

అశ్వారావుపేట: సమాజంలోని శాంతి భద్రతలకు ఏ ఒక్కరి వల్ల విఘాతం కలగ వద్దని సీఐ ఎం.అబ్బయ్య అన్నారు. గురువారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో అశ్వారావుపేటలోని అన్ని రాజకీయ పార్టీలు, మత, ఆత్యాధ్మిక నాయకులతో ఆయన సమావేశమయ్యారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో వేర్వేరు కారణాల వల్ల జరిగే అల్లర్లు అశ్వారావుపేటలో జరగరాదని.. సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని.. అదే విధంగా సంయమనం పాటించి పరమత సహనం వహించాలని సూచించారు. ఏదో ఒక వర్గం నుంచి అభ్యంతరకర వ్యాఖ్యలు, చర్యలు జరిగినపుడు శాంతియుత పద్ధతిలో పరిష్కరించుకోవడంతోపాటు సంయమనం, సహనం పాటించాలని సూచించారు. సమావేశంలో కెమిలాయిడ్స్ మేనేజర్ సుబ్రమణ్యం, మసీద్ సదర్ షబ్బీర్, పాస్టర్లు జాకబ్, జయరాజు, రాజకీయ పార్టీల నాయకులు మొగళ్లపు చెన్నకేశరావు, పుష్కర్‌కుమార్, కోరుకొండ రామ్మోహన్, నూనే హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ఉపాధ్యాయుల ర్యాలీ

దమ్మపేట: లంబాడీలకు ఎస్టీ హోదాను రద్దు కోరుతూ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఏటీఎఫ్) ఆధ్వర్యంలో గురువారం దమ్మపేటలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ భద్రకాళికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని అన్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు సోయం వీరభద్రం, తాటి సూరిబాబు, ఏటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోయం శ్రీనివాసరావు, దారబోయిన పోతురాజు, వంకా జానకీరామ్, బాడి శ్రీను, సోయం నాగబాబు, బాలు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక:



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంఘం జిల్లా కార్యదర్శులు బండారి సూర్యనారాయణ, తాటి సూరిబాబు అధ్యక్షతన ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా దారబోయిన పోతురాజు, ప్రధానకార్యదర్శిగా వంకా జానకీరామ్, ప్రచార కార్యదర్శిగా బాకి ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా మడకం ప్రసాద్, కార్యదర్శులుగా సోయం బాలు, కాకా ప్రేమ్‌సాగర్, మహిళా కార్యదర్శిగా కుర్సం రామలక్ష్మీలను ఎన్నుకున్నారు.

'అంగన్‌వాడీ' తీరుపై విచారణ



విచారణ చేస్తున్న సూపర్‌వైజర్ భవాని

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని నారాయణపురం అంగన్‌వాడీ కేంద్రం, కార్యకర్త పనితీరుపై గురువారం విచారణ జరిగింది. 'సాక్షి'దినపత్రికలో గురువారం 'అందని పౌష్టికాహారం'శీర్షికన వచ్చిన కథనంపై అశ్వారావుపేట ఐసీడీఎస్ సీడీపీఓ అన్నపూర్ణ విచారణకు ఆదేశించారు. దీంతో సెక్టార్ సూపర్‌వైజర్ భవానీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద విచారణ నిర్వహించారు. ముందుగా అంగన్‌వాడీ కేంద్రంలోని పౌష్టికాహారం, చిన్నారులు, గర్భిణులు, బాలింతల హాజరు, స్టాకు వివరాలను తనిఖీ చేశారు. అనంతరం కొంతమంది గర్భిణులు, బాలింతలను, గ్రామస్తులను విచారించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. పౌష్టికాహారం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కేంద్రానికి వస్తే పట్టించుకోవడం లేదని విచారణాధికారి వద్ద వాపోయారు. అలాగే లబ్ధిదారులతో కార్యకర్త దురుసుగా మాట్లాడుతున్నారని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీంతో విచారణాధికారిణి కార్యకర్తను పనితీరు మార్చుకోవాలని, ఆరోపణలపై లిఖిత పూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్రంలో చిన్నారులు, లబ్ధిదారుల హాజరు తక్కువగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆమెతోపాటు ఎంపీటీసీ సభ్యులు చిన్నంశెట్టి పల్లవి, చందు వేణుగోపాల్ ఉన్నారు.

వెండితెర



తెలుగు

ఎంసీఏ: సాయిసుమన్ అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30. **2 కంట్రీస్:** బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30, వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30,9.30;

దేవాలయంలో పూజలు

అన్నపురెడ్డిపల్లి: స్థానిక శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం అటవీ శాఖ, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారుల బృందం సందర్శించింది. ఆలయానికి వచ్చిన ఉన్నతాధికారులకు ఆలయ మేనేజర్ ఎన్.రజనీకుమారి, ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామిని దర్శించుకున్న అధికారులు ఆలయం చరిత్రను ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల బృందంలో చెన్నై రీవిజనల్‌కు చెందిన ఏపీసీసీఎఫ్ రామ్‌గోపాల్, తెలంగాణ ఏపీసీసీఎఫ్ శోభారాణి, జిల్లా డీఎఫ్‌ఓలు రాజారావు, రాంబాబు, నీటిపారుదల శాఖ నుంచి సివిల్ ఇంజనీర్ సుధాకర్, సురేష్ కుమార్, రాంప్రసాద్ సిబ్బంది ఉన్నారు.



స్వాగతం పలుకుతున్న అర్చకులు

కృష్ణమాదిగ అరెస్ట్ అప్రజాస్వామికం



ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు



నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు

దమ్మపేట:

ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తన కార్యాలయంలో దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగను అరెస్ట్ చేయడం పూర్తి అప్రజాస్వామ్యకమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలికపోగు కాంతారావు ఆరోపించారు. కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆ సంఘం నాయకులు స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు రావూరి వీరయ్య, కొలికపోగు ముసలయ్య, కొండయ్య, రాయల పుల్లారావు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శన

అశ్వారావుపేట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ అరెస్టును ఖండిస్తూ అశ్వారావుపేట ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంబేడ్కర్ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కోలేటి పకీరయ్య, మండల అధ్యక్షుడు నార్లపాటి సత్యం, నాయకులు నార్లపాటి శ్రీను పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రీలే నిరాహార దీక్ష

ములకలపల్లి: అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసురావు అన్నారు. గురువారం ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. మందా కృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని వ్యతిరేకించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంటా వెంకటేశ్వర్లు ఉన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ



అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన జల్లిపల్లి సుబ్బారావు ఇటీవలె మృతి చెందారు గురువారం జరిగిన దశదిన కర్మకు ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా సుబ్బారావు చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మల్లికార్జున్‌రావు, ఎంపీపీ బరగడ కృష్ణారావు, సర్పంచ్ పొట్టా రాజులు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు, కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.

వెంకటేశు కుటుంబానికి



అశ్వారావుపేట: మండల పరిధిలోని నారంవారి గూడెం పంచాయతీ టీఆర్ఎస్ నాయకు డు నాలి వెంకటేశు కుటుంబాన్ని పార్టీ మం డల అధ్యక్షుడు బండి పుల్లారావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

జోరుగా యాసంగి

అశ్వారావుపేటరూరల్: పంట పొలాల్లో వరి పంట సాగుకు రైతన్నలు సమాయత్తం అయ్యారు. మండల పరిధిలోని ఊట్లపల్లి వద్దగల వెంకమ్మ చెరువు కింద, గుమ్మడవల్లి గ్రామంలోగల పెదవాగు ప్రాజెక్టు కింద రైతులు రబీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని పెంచిన వరి నారు చేతికందడంతో వరి పంటను సాగు చేసే పనుల్లో నిమగ్నం అయ్యారు. ఈ సీజన్‌లో మండలంలో దాదాపు 600హెక్టార్లలో వరి పంట సాగు చేయనున్నారు.



దుక్కులు సిద్ధం చేస్తున్న దృశ్యం



నాటేందుకు సిద్ధంగా ఉంచిన నారు



నాట్లు వేసేందుకు సిద్ధం చేసిన మడి

బాలికపై లైంగిక దాడి

అశ్వారావుపేటరూరల్: బాలికపై లైంగిక దాడి ఘటన ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన బాలిక(15), తన చెల్లితో కలిసి ఈ నెల 2న ఇంట్లో టీవీ చూస్తోంది. తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లారు. దమ్మపేట మండలానికి చెందిన పిక్కిలి వెంకటేశ్వరరావు, ఇంట్లోకి వచ్చి మంచినీళ్లు అడిగాడు. బాలిక చెల్లి లోపలికి వెళ్లింది. మంచినీళ్లతో వచ్చేసరికి బాలికపై అతడు లైంగిక దాడికి యత్నిస్తున్నాడు. అడ్డుకున్న చెల్లిపై దాడి చేసి, తలుపులు మూసివేశాడు. బాలికపై లైంగిక దాడి చేశాడు. సాయంత్రం తిరిగొచ్చిన తల్లిదండ్రులకు ఆ పిల్లలిద్దరూ జరిగింది చెప్పారు. ఆ తల్లిదండ్రులు గురువారం ఉదయం పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పిక్కిలి వెంకటేశ్వరరావుపై ఏఎస్ఐ శంకర్‌రావు కేసు నమోదు చేశారు. అశ్వారావుపేట సీఐ అబ్బయ్య దర్యాప్తు జరుపుతున్నారు.

సంక్షిప్తం

వంట గదుల పరిశీలన

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని నారాయణపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న వంట గదులను గురువారం ఎంపీడీఓ దీవి శ్రీలలిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వంట గదుల నిర్మాణాలను పూర్తి నాణ్యతతో నిర్మించాలని, సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసి పాఠశాలలకు అప్పగించాలన్నారు. ఆమె వెంట సర్పంచ్ తొడెం నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు చిన్నంశెట్టి పల్లవి, ఈవోఆర్‌డీ దేవరాజు, కార్యదర్శి ప్రసాద్ ఉన్నారు.

పాఠశాలలో ఎంఈఓ తనిఖీ

చంద్రుగొండ: మండలంలోని తిప్పనపల్లితండా గిరిజన సంక్షేమ పాఠశాలను ఎంఈఓ సత్యనారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాహ్న భోజనం పథకం అమలుపై ఆయన సమీక్షించారు. కార్యక్రమంలో ఇస్లావత్ వీరన్న నాయక్, అంజి పాల్గొన్నారు.

డీటీకి వినతి

అన్నపురెడ్డిపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండల ఆదివాసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లండీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వీరభద్రం, నాగేశ్వరరావు, రవి, శ్రీరామ్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయాల్లో పూజలు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం, స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్, భద్రాచలం రోడ్‌లోని సాయిబాబా మందిరాల్లో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బాబాను దర్శించుకొని హారతులు పట్టి, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బాబాకు నైవేద్యాలు సమర్పించారు.

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

అశ్వారావుపేటరూరల్: అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టిన లారీ డ్రైవర్‌పై గురువారం స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఏఎస్ఐ శంకర్‌రావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఏపీలోని జంగారెడ్డిగూడెం నుంచి సత్తుపల్లి వైపుకు వెళ్తున్న లారీ స్థానిక రింగ్ రోడ్ సెంటర్ వద్దగల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాంపై ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో డివైడర్ ధ్వంసం కాగా దీనిపై మేజర్ పంచాయతీ ఈఓ ఎం దేవరవరకుమార్ చేసిన ఫిర్యాదుతో లారీ డ్రైవర్ టి.వెంకటేశ్వరరావుపై కేసు నమోదు చేశారు.

కోతులపై దృష్టి పెట్టాలి

ములకలపల్లి: మండలంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని పలువురు నాయకులు గురువారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. వరి, వేరుశనగ వంటి పంటలను నాశనం చేస్తున్నాయని అన్నారు. ఇళ్లలో మహిళలు పనులు చేసుకునే సమయంలో వారిని బెదిరించడం, వారిచేతుల్లో ఉన్న కవర్లు, ఇతర వస్తువులు లాక్కుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఖాదర్‌బాబా, జల్లారపు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

దమ్మపేట: మండల పరిధిలోని గుర్వాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ సమావేశం ప్రధానోపాధ్యాయుడు దేవభక్తుని జోగయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశం ఇటీవల నెమమలిపేట పాఠశాలతో దారుణ హత్యకు గురైన విద్యావలంటీర్ మీనాప్రవళ్లిక మృతికి సంతాపం వ్యక్తం చేసింది. అనంతరం కాంప్లెక్స్ పరిధిలోని 20 పాఠశాలల్లో విద్యా ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. వేదగణితంపై ఉపాధ్యాయులకు శ్రీరాంపురం పాఠశాల ఉపాధ్యాయుడు, సావిత్రిబాయిపూలే అవార్డు గ్రహీత రాజులపాటి రామారావు అవగాహన కల్పించారు. సమావేశంలో ఎంఈఓ కీసరి లక్ష్మి, హెచ్‌ఎం అత్తిలి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కనుల పండువగా..

- రామయ్యకు పట్టాభిషేకం
- ప్రత్యేక పూజలు
- భారీగా తరలివచ్చిన భక్తులు



పట్టాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు



వేడుకలో పాల్గొన్న భక్తులు

భద్రాచలం:

శ్రీసీతారామచంద్రస్వామి వారి పట్టాభిషేకం గురువారం వైభవంగా నిర్వహించారు. పుష్యమి నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో చేపట్టిన వేడుకల్లో స్వామి వారికి స్నపన తిరుమంజనం, గర్భగుడిలో సుప్రభాత సేవ, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం అర్చకులు, ఆస్థాన విద్యాంశుల మంగళవాయిద్యాల నడుమ గోదావరి నది నుంచి పుణ్య జలాలు తీసుకు వచ్చి భద్రునిగుడిలో స్వామివారికి పాదాభిషేకం చేశారు. అంతరాలయంలో పూజల అనంతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయ ప్రాకార మండపంలో ఆశీనులు చేశారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం రాముల వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి, అమ్మవారికి కంకణ, యోత్రధారణ గావించారు. కల్యాణంలో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు రామయ్యకు కల్యాణం జరిపించారు. అనంతరం పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. వేడుకలో పాల్గొన్న భక్తులకు తీర్థ, ప్రసాదాలను పంపిణీ చేశారు.

వైభవంగా రాపత్తు ఉత్సవం ..

శ్రీసీతారామచంద్రస్వామివారికి రాపత్తు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణ మండపం రోడ్డులోని శ్రీ రుక్మిణ సమేత శ్రీకృష్ణాలయంలో ఈ వేడుక వైభవోపేతంగా జరిగింది. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారిని రామాలయం నుంచి పల్లకిలో ఊరేగింపుగా శ్రీకృష్ణాలయానికి తీసుకుని వచ్చి వేదికపై ఆశీనులను చేశారు. అనంతరం స్వామివారికి పుణ్యహావచనం, మంగళాశాసనం తదితర పూజలు గావించారు.

ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు, శ్రీ కృష్ణ ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. స్వామి వారి ఊరేగింపులో మహిళా భక్తుల కోలాట నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

న్యూస్‌బాక్స్

మాటల గారడీతో మోసం చేస్తున్న ప్రభుత్వాలు

భద్రాచలంటౌన్: ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటల గారడీతో మోసం చేస్తున్నాయని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు అలవాల రాజా అన్నారు. గురువారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ఖాళీ ప్లేట్లతో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్గీకరణ ఆమోదం కోసం అఖిలపక్ష నాయకులను కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకు వెళ్తున్నానని చెప్పిన సీఎం కేసీఆర్ నెలలు గడుస్తున్నా నేటికి ఆదిశగా చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ జరుగకపోతే మాదిగల భవిష్యత్తు దుర్భరంగా మారే దుస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి రవి, మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి వి.రరాఘవులు, మహిళ కమిటీ సభ్యులు భవాని, సుమలత, రమాదేవి, రమ, చింతామణి, బేబి తదితరులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆదివాసీ నేతలు



సంఘీభావం తెలుపుతున్న నేతలు

చర్ల: ఎస్సీ వర్గీకరణ చేసేందుకు రాష్ట్రం నుంచి కేంద్రానికి అఖిల పక్షాన్ని పంపించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహార దీక్షలు గురువారం రెండో రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని ఆదివాసీ సంఘాల నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ నేతలు చేస్తున్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వర్గీకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తుడుందెబ్బ నాయకులు తాటి రామకృష్ణ, పాండ్రు హేమసుందర్ తదితరలు దీక్షా శిబిరాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

భద్రాచలంటౌన్: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ జేఏసీ పట్టణ కన్వీనర్ పూనెం కృష్ణదొర డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తెలంగాణ గిరిజన అభ్యుదయ సంఘ భవనంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) కో కన్వీనర్ కొర్సా చినబాబు దొర అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఆదివాసీ జేఏసీ పిలుపు మేరకు ఈనెల 8న మండల రెవెన్యూ కార్యాలయం ముట్టడి, ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. భద్రాచలం 7వ సెగ్మెంట్‌లో జరగనున్న ఎన్నికల్లో లంబాడాలకు సీటు ఇచ్చే పార్టీలకు ఆదివాసీలు, గిరిజనేతరులు ఓటు వేయవద్దని తెలిపారు. సమావేశంలో ఊకే రాములు, జగ్గా పుల్లయ్య, రవికుమార్, సుధారాణి, వెంకట్, కుమారి, కమల, రామలక్ష్మి, వెంకట్, రత్తమ్మ, అవినాష్ పాల్గొన్నారు.

అధ్యాత్మికతతోనే మానసిక ఉల్లాసం

అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న మాగంటి

భద్రాచలంటౌన్: అధ్యాత్మికతతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయాన్ని దర్శించి పూజలు చేశారు. ఆలయ సభ్యులు మాగంటి ప్రసాద్ ఆయనను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఆలయ అధ్యక్షుడు మాగంటి సూర్యంను ఆయన ప్రశంసించారు. ఆంగ్ల సంవత్సరంలో మొదటి గురువారం సందర్భంగా బాబాకు పంచామృతాభిషేకం నిర్వహించి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. రాత్రి బాబాకు పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి కోనేరు కృష్ణారావు, సహాయ కార్యదర్శి చారుగుళ్ల సుబ్రహ్మణ్యం, సభ్యులు కురిచేటి శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

భద్రాచలంటౌన్: ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యాత ప్రతి ఒక్కరిపై ఉందని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. గురువారం పట్టణంలోని టీఎస్ యూటీ ఎఫ్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరిలో రాష్ట్ర వ్యాప్తంగా ''గ్రామీణ విద్యా సదస్సులు'' నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సర్వీస్ రూల్స్ వివాదాన్ని సత్వరమే పరిష్కరించి విద్యారంగంలో నెలకున్న వివాదాన్ని పరిష్కరించాలని, పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని ఆయన కోరారు. అనంతరం యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బీ రాందాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్లేశ్వరరావు, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, స్వర్ణజ్యోతి, యస్ వెంకటేశ్వర్లు, వీరాస్వామి, మురళీ మోహన్, విజయబాబు, తావూర్యా తదితరులు పాల్గొన్నారు.



మన భద్రాచలం
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



ఎంసీఏ
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
హలో
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
అడ్వెంచర్
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

వాలీబాల్ జాతీయ జట్టుకు శిక్షణ


రాష్ట్ర బాలికల జట్టుతో నిర్వాహకులు


శిక్షణ పొందుతున్న క్రీడాకారులు

భద్రాచలం: బెంగుళూరులో ఈనెల 8 నుంచి 12వ తేదీ వరకూ జరిగే జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఆటలో మెళకువలపై భద్రాచలంలో శిక్షణ ఇచ్చారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన శిక్షణా శిబిరంకు రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ –14 బాలికల జట్టులో కోటేశ్వరి, దివ్య (నల్గొండ), లావణ్య (వరంగల్), గౌతమి (నిజామాబాద్), అంకిత (నిజామాబాద్), అను కావ్యాంజలి(వరంగల్), అనూష, దివ్య (వరంగల్), సుజాత (రంగారెడ్డి), ఉమ (మహబూబ్‌నగర్), పూజిత (మెదక్), ప్రీతి (ఆదిలాబాద్) ఎంపికయ్యారు. అదేవిధంగా అండర్ –14బాలుర జట్టులో సంపత్‌కుమార్, చంద్రశేఖర్, నవీన్, నితన్ (ఖమ్మం), నరేందర్, కార్తీక్ (వరంగల్), సాయికుమార్, హర్షితరెడ్డి (రంగారెడ్డి), వాలరాజ్ గౌడ్, అరవింద్ (నిజామాబాద్), సాగర్ (ఆదిలాబాద్), నాగచరణ్ తేజ (మహబూబ్‌నగర్)లు ఎంపికయ్యారు. వీరు జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో విజేతలుగా నిలిచేలా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ బోళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు.శిబిరాన్ని డీఈవో కార్యాలయ కార్యనిర్వహణాధికారి గమానియేల్, భద్రాచలం వైద్యులు రవి కుమార్, సెయింట్ పాల్స్ స్కూల్ కరస్పాండెంటెంట్ అబ్రహం తదితరులు సందర్శించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

9న అప్రెంటీస్ శిక్షణకు ఇంటర్వ్యూలు

చర్ల: ఐటీడీఏ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తెగలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు అప్రెంటీస్ శిక్షణ ఇచ్చేందుకు ఈ నెల 9న భద్రాచలంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సెర్ప్ (ఐకేపీ) ఏపీఎం రాంకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ వారి ఆధ్వర్యంలో ఐటీఐ ఉత్తీర్ణులైన వారిని ఈశిక్షణకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో రూ.8 వేలు పారితోషకం ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు విద్యా, కుల, అన్ని రకాల ధృవీకరణ పత్రాలను వెంట తీసుకుని ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు


పరీక్షలు చేస్తున్న వైద్యులు

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని గౌతమ్ స్కూల్ విద్యార్థులకు గురువారం స్థానిక కంటి వైద్య నిపుణులు పి.రమేష్, సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల డైరక్టర్ దోసపాటి కార్తీక్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆక్యుపంక్చరిస్ట్ డాక్టర్ ఎ.రవి, ఇందుమతి, పాఠశాల ప్రిన్సిపాల్ గంధం జగదీశ్వర్ రెడ్డి, పాఠశాల ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఆటా' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాచలంఅర్బన్: తెలంగాణ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసినట్లు ఆటా అధ్యక్షుడుసోయం కృష్ణ తెలిపారు.

పట్టణంలో గురువారం నాడు జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలలో పీజీహెచ్ఎం కె.పద్మ చేతుల మీదుగా ఆటా–2018 క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటా ప్రధాన కార్యదర్శి కె. భాస్కర్, టీ. శ్రీను, ఇతర ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8న వికలాంగులకు బస్ పాస్ మేళా


డిపో మేనేజర్ నామా నరసింహ

భద్రాచలంఅర్బన్: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భద్రాచలం డిపో ఆధ్వర్యంలో బూర్గంపాడ్, లక్ష్మీనగర్, చర్ల గ్రామాలలో వికలాంగులకు ఈనెల 8వ తేదీన బస్‌పాస్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ నామా నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 8న బూర్గంపాడ్, 9న లక్ష్మీనగర్, 10న చర్లలోని ఆయా కార్యాలయాలలో ఈ క్యాంపులు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఆధార్ కార్డు, సదరన్ ధృవీకరణ పత్రం, రెండు ఫోటోలు, రూ.30 నగదును వెంట తీసుకురావలని, ఇతర సమాచారం కోసం 7382856625 నబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

తుడుందెబ్బ నేతల ప్రదర్శన


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

చర్ల: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ గురువారం చర్లలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ప్రదర్శన చేశారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యాక్రమంలో తుడుందెబ్బ, జీఎస్‌పీ, జీవీఎస్‌పీ, ఏఎస్‌పీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

గ్రావెల్ తరలింపు అడ్డగింత


గ్రావెల్ తోలకం కోసం వచ్చిన వాహనాలు

చర్ల: మండలంలోని దేవానగరం నుంచి కొత్తపల్లి ఇసుక క్వారీకి రోడ్డు నిర్మాణం అనుమతులు లేకుండా తరలిస్తున్న గ్రావెల్ తోలకం పనులు గురువారం చర్ల అటవీశాఖాధికారులు అడ్డుకున్నారు. దేవానగరంలోని రెవెన్యూ శాఖ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రభుత్వం ఇటీవల అటవీశాఖకు బదలాయించింది. జిల్లాలో చేపట్టిన భక్తరామదాసు ప్రాజెక్ట్ నిర్మాణ పనులలో అటవీశాఖ భూములలో కాలువల నిర్మాణం చేపట్టగా ఆ భూములకు బదులు, ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఆధీనంలో ఉన్న ఈ భూములను అటవీశాఖకు ప్రభుత్వం బదలాయించింది. ఈ నేపథ్యంలో ఈ భూములలో చేపట్టిన గ్రావెల్ తోలకం పనులను అటవీశాఖ అధికారులు అడ్డుకోగా పనులు నిలిపివేశారు.

న్యాయవాది మృతికి సంతాపం

భద్రాచలంటౌన్: పట్టణంలో న్యాయవాదిగా పనిచేస్తూ అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ న్యాయవాది పీఎల్‌వీఎస్ఎన్ మూర్తి మృతికి పట్టణ బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించి తమ సంతాపాన్ని తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంతరావు అధ్యక్షతన సంతాపసభను ఏర్పాటు చేశారు. ఈ సంతాపసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ మాట్లాడుతూ మూర్తి చేసిన సేవలను కొనియాడారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ మూర్తితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సంతాపసభలో శ్రీనివాస్ ప్రసాద్, కొడాలి శ్రీనివాసన్, చైతన్య, రావి రామ్మోహన్, రవివర్మ, శుభశ్రీ, కవిత, రామాంశ, పీవీ కృష్ణమాచారి, పడిశిరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

భద్రాచలంటౌన్:

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, అవోపా, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి, మమత జనరల్ హస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మారుతి నర్సింగ్ కళాశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు తెలిపారు. గురువారం స్థానిక రెడ్‌క్రాస్ బిల్డింగ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ శిబిరంలో కంటి చూపు తక్కువగా ఉన్నవారిని పరిక్షించి అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటిలో శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాన్ని భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి మదన్‌మోహన్‌రావు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్యాధిరి డాక్టర్ దయానందస్వామి, మమత జనరల్ హస్పిటల్ వైద్యుడు కె.విజయకుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు.

సమావేశంలో జి. రాజారెడ్డి, వై.సూర్యనారాయణ, చారుగుళ్ల శ్రీనివాస్, రేపాక రామారావు, గాదె మాధవరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

8న 'నిరుద్యోగ పాదయాత్ర '

భద్రాచలంటౌన్:

స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఈనెల 8న జరుప తలపెట్టిన నిరుద్యోగ పాదయాత్రను జయప్రదం చేయాలని జిల్లా టీ జేఏసీ చైర్మన్ మల్లెల రామనాధం తెలిపారు. గురువారం ప్రచార పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలోని పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ టీజేఏసీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్రను భద్రాచలం నుంచి కొత్తగూడెంలోని అమర వీరుల స్థూపం వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాగం ఆదినారాయణ, జగదీష్, శివప్రసాద్, భరత్, రమేష్, ఉపేందర్, హథీరాం, శంకర్, అలవాల రాజా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం ప్రారంభించిన బీజేపీ

భద్రాచలంటౌన్: పట్టణంలోని 7వ సెగ్మెంట్‌కు ఈనెల 11న జరుగనున్న ఎన్నికకు బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సున్నం భూలక్ష్మీ ప్రచారాన్ని ప్రారంభించారు. గురువారం స్థానిక అశోక్ నగర్‌కాలనీలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆపార్టీ నాయకులతో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. భూపతిరావుకాలనీ, ఇండస్ట్రీయల్ ఏరియాలో ప్రచారాన్ని సాగింది. ఆమె వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకరరెడ్డి, ఇంచార్జ్ సారంగుల అమరనాథ్, యర్రంరాజు బెహరా, సీతారాం నాయక్, పసుమర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపయోగంగా చేతి పంపు

మణుగూరుటౌన్: సమితిసింగారం పంచాయతీ పరిధిలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఎదురుగా ముత్యాలమ్మ తల్లి గుడి పక్కన గల చేతి పంపు నిరుపయోగంగా మారింది. గత ఎండాకాలం నుంచి దానిని పట్టించుకున్న నాథులు లేరు. మంచినీటికి స్థానికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చేతి పంపునకు మరమ్మతులు చేయించాలని కోరుకుంటున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

మిర్చికి వైరస్ దెబ్బ

- తెగులు సోకి ఎండిపోతున్న మొక్కలు
- ఆందోళనలో రైతులు

అశ్వాపురం:

గత ఏడాది మిర్చి దిగుబడి బాగా వచ్చింది. కానీ అప్పులు తీరుతాయనుకున్న మిర్చి రైతులకు నిరాశే మిగిలింది. తీరా పంట అమ్ముకునే సమయానికి మిర్చిరేటు భారీగా తగ్గి పెట్టుబడులు రాక అప్పులపాలయ్యారు. ఈ ఏడాదైనా మిర్చి సాగు అనుకూలించకపోతుందా అని రైతులు ఎంతో ఆశతో మిర్చి సాగు చేసిన రైతులు ఈ ఏడాది వైరస్, తెగుళ్లతో కుదేలవుతున్నారు. మండల పరిధిలోని అమ్మగారిపల్లి, చింతిర్యాల, ఆమెర్ద, నెల్లిపాక, ఆనందాపురం గ్రామపంచాయతీలలోని గ్రామాల్లో సుమారు 500 ఎకరాలలో రైతులు మిర్చిసాగు చేశారు. ప్రస్తుతం మిర్చి తోటలు పూత, కాత దశలో ఉన్నాయి. ఇప్పుడు మిర్చిపంటకు వైరస్ తెగులు సోకింది. దీంతో మొక్కల ఎదుగుదల పూర్తిగా ఆగిపోయి నిలువునా ఎండిపోతున్నాయి. రైతులు వేల రూపాయలు ఖర్చు చేసి ఎన్ని మందులు కొట్టినా ఫలితం ఉండటం లేదు. వైరస్, తెగుళ్లతో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. చింతిర్యాల, ఆమెర్దలో పలువురు రైతుల మిర్చి పంటలు పూర్తిగా ఎండిపోయాయి. కొందరు రైతులు తోటలు వదిలేశారు. రైతులు ఇప్పటికే మిర్చి పంటపై ఎకరానికి 50 వేల వరకు పెట్టుబడులు పెట్టారు. గత ఏడాది మిర్చి ఎకరానికి 30 క్వింటాళ్లు దిగుబడి రాగా.. ఈ ఏడాది ఎకరాకు 10 క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు మిర్చి పంటలను పరిశీలించి వైరస్, తెగుళ్ల నివారణకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.



ఆమెర్దలో వైరస్ సోకిన మిర్చితోట

మొక్కల్లో ఎదుగుదల లేదు...



ఈ ఏడాది 2 ఎకరాలలో మిర్చిసాగు చేశా. తోట కాత, పూత దశలో ఉంది. ఇప్పటివరకు ఎకరానికి రూ.50 చొప్పున రెండు ఎకరాలకు రూ.1 లక్ష పెట్టుబడి పెట్టా. పూత, కాత దశలో తెగులు సోకింది. మొక్కలు ఎదుగుదల, కాత తగ్గింది. ఎకరానికి 10 క్వింటాళ్ల మిర్చి దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. తీవ్రంగా నష్టపోతాం. క్వింటాకు రూ.12వేలు ఉంటే పెట్టుబడుల వరకు వస్తాయి. వ్యవసాయ అధికారులు సలహాలు, సూచనలు ఇవ్వాలి. – షర్ఫియుద్దీన్, మిర్చి రైతు, చింతిర్యాల

వేపనూనె పిచికారీ చేయాలి..



ఈ ఏడాది మిర్చికి వైరస్ సోకింది. మిర్చికి వైరస్ సోకితే ఎన్ని మందులు కొట్టినా పూర్తి స్థాయిలో నివారించలేము. రసం పీల్చే పురుగుల వల్ల వైరస్ తోటలోని మిగిలిన మొక్కలకు కూడా సోకే ప్రమాదం ఉంది. రైతులు పురుగుమందులతో వేపనూనె కలిపి పిచికారి చేయాలి. ఇలా చేయడం వల్ల రసం పీల్చే పురుగు నశిస్తుంది. చెడు వాసనకు పురుగు మళ్లి రాకుండా ఉంటుంది. రైతులు జాగ్రత్తలు పాటించాలి. – పీ.శంభోశంకర్, ఏఓ అశ్వాపురం

న్యూస్‌బాక్స్

షాపింగ్ కాంప్లెక్స్ పరిశీలన



షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలిస్తున్న పులిరాజు

అశ్వాపురం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి సమీపంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ను ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పులిరాజు గురువారం పరిశీలించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిర్మించి నిరుపయోగంగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన సందర్శించి ఎంపీడీఓతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ... నివేదికను ఎస్సీ కార్పొరేషన్ ఎండీకి అందజేసి వారి ఆదేశాల మేరకు షాపింగ్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీ.శ్రీదేవి, ఈఓఆర్డీ కే.ఈదయ్య, టీఎం జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు, మాలమహానాడు నాయకులు సంసోన్, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

అశ్వాపురం: రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వైవి.పురుషోత్తం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మొండికుంటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పొట్టకూటి కోసం పక్క రాష్ట్రం నుంచి వచ్చిన కూలీలు మృతి చెందడం భాదాకరమన్నారు. పోలీసులు డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చి, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మారం రమేష్, మచ్చా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బోరు నిర్మాణానికి భూమిపూజ

మణుగూరు: మండలంలోని జెడ్పీ కోఎడ్యుకేషన్ పాఠశాల ఎదురుగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోరు నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం గురువారం భూమిపూజ నిర్వహించారు. మండల, పట్టణ అధ్యక్షులు ముత్యంబాబు, వలసాల వెంకటరామారావు, ఏఎంసీ డైరెక్టర్ రాంబాబు, టౌన్ కార్యదర్శి పెద్ది నాగక్రిష్ణ, పల్లపు తిరుమలేష్, మాదాడి రాజేస్, అబ్దుల్లా, మీరాసాహెబ్, పూజారి సోమయ్య పాల్గొన్నారు.

తాళి కట్టే వరకు దీక్ష కొనసాగిస్తా



ప్రియుడి ఇంటి ఎదుట దీక్ష చేస్తున్న సమ్మక్క

ఆళ్లపల్లి: ప్రేమించి మోసం చేసిన రాజబాబు తనను పెళ్లి చేసుకొనే వరకు దీక్ష కొనసాగిస్తానని ప్రియుడి ఇంటి ఎదుట రెండవరోజు దీక్ష చేస్తున్న గొగ్గెల సమ్మక్క అన్నారు. దీక్షలో సమ్మక్కకు గురువారం మహిళా సంఘాల, అఖిల పక్ష నేతలు మద్దతు తెలిపారు. రాజబాబు సైతం పోలీస్‌స్టేషన్‌లో సమ్మక్కను వివాహం చేసుకోవడానికి అంగీకరించినప్పటికీ.. ఆమెను చేసుకొంటే మా తల్లిదండ్రులు చనిపోతారని చెప్పడం వీరి ప్రేమ వ్యవహారం కొత్తమలుపు తిరిగింది. సమ్మక్క మాట్లాడుతూ... తాను ఎటువంటి కేసులు పెట్టనని తనకు న్యాయం జరుగాలంటే వివాహం చేసుకోవడమే మార్గమని చెప్పింది. అవసరమైతనే తాను ఎస్పీని కలిసి తనకు జరిగిన అన్యాయం వివరిస్తానంటోంది.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



చెక్కులు అందజేస్తున్న దృశ్యం

అశ్వాపురం:

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ రుణాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం 15 మంది ఎస్సీ కార్పొరేషన్ రుణ లబ్ధిదారులకు రూ.16 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక కార్పొరేషన్ రుణాలకు సబ్సిడీని 80శాతానికి పెంచిందన్నారు.

సబ్సిడీ రుణాలకు ప్రభుత్వం కోట్ల రూపాయలు కేటాయిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పులిరాజు, ఏఎంసీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, జెడ్పీటీసీ తోకల లత, ఎంపీడీఓ జీ.శ్రీదేవి, ఈఓఆర్డీ కే.ఈదయ్య, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ, రైతు సమితి కోఆర్డినేటర్ గజ్జల లక్ష్మారెడ్డి, టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



MCA మిడిల్‌క్లాస్ అబ్బాయి: సీతారామ చిత్ర మందిర్, (బండారుగూడెం) **ఒక్కక్షణం :** సత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్, **హలో:** శివం(సారపాక) బూర్గంపాడు,

ఓబీ పనుల అడ్డగింత



నిర్వాసితులతో మాట్లాడుతున్న లలిత్‌కుమార్

మణుగూరుటౌన్: మణుగూరు ఓసీ నిర్వాసిత రైతులు తమకు పరిహారం చెల్లించే వరకు పనులు నిర్వహించవద్దని మణుగూరు ఓసీలో జరుతున్న ఓబీ పనులను గురువారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాసిత రైతులు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం రైతులందరికీ పరిహారం చెల్లించాకే పనులు ప్రారంభిస్తామని చెప్పి.. పరిహారం చెల్లించకుండా పనులు ప్రారంభించడంపై నిర్వాసిత రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఉత్తర్వులు రాకుండానే పనులు నిర్వహించడం ఏమిటని యాజమాన్యాన్ని నిలదీశారు. విషయం తెలసుకున్న గని ఏజెంట్ లలిత్‌కుమార్ రైతులతో చర్చించారు. రెవెన్యూ అధికారుల జాప్యం వలన ఆలస్యమవుతోందని, శుక్రవారం రైతులను ఆర్డీఓ దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడిస్తానని సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు అక్కడి నుండి వెనుతిరిగారు.

క్రీడల వల్ల స్నేహ సంబంధాలు మెరుగుపడతాయి



బహుమతి అందజేస్తున్న రేగా కాంతారావు

అశ్వాపురం: క్రీడల వల్ల యువకులు, క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రేగా కాంతారావు అన్నారు. మల్లెలమడుగులో పదిరోజులుగా నిర్వహిస్తున్న రాజీవ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మండలస్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. విజేత పాల్వంచ జట్టుకు రూ.10,116, షీల్డ్, రన్నరప్ అంబేడ్కర్ యూత్ జట్టుకు రూ.5,116, షీల్డ్‌లు కాంతారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడారు. యువకులు క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నారు. మల్లెల మడుగు, జగ్గారం సర్పంచ్‌లు బేతం మల్లీశ్వరి, సున్నం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నా అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్





వైజ్ఞానిక ప్రదర్శనలను వివరిస్తున్న విద్యార్థులు

బూర్గంపాడు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన సైన్స్‌ఫేర్‌లో కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న మార్పులకు అనుగుణం మెరుగైన జీవనవిధానాలపై విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలను అందరూ అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, వనజీవి పద్మశ్రీ రామయ్య దంపతులు విద్యార్థులను అభినందించారు.

కార్పొరేట్ కన్నా 'ప్రభుత్వం' మిన్న

ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపాడు: బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన సైన్స్‌ఫేర్, కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాల్లో వనజీవి రామయ్యతో పాటు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సయ్యద్ జహీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్పొరేట్ కళాశాలల కంటే మిన్నగా బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యాబోధనలో, ఫలితాల్లో రాణిస్తుందన్నారు. ఇంటర్ ఫలితాల్లో జిల్లాలో ప్రతిఏటా ప్రథమస్థానంలో నిలవటం కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ జహీర్ అహ్మద్ కృషితోనే సాధ్యమవుతోందన్నారు. మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనజీవి పద్మశ్రీ రామయ్య మాట్లాడుతూ.. మొక్కలను సంరక్షిస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుంచే మొక్కలను నాటడం, వాటిని సంరక్షించటం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం వనజీవి రామయ్య దంపతులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఘనంగా సన్మానించారు. మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ సూరపాక విజయనిర్మల, ఎంపీపీ కైపు రోశిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్‌గాంధీ, తాళ్లూరి ట్రస్ట్ వ్యవస్థాపకులు తాళ్లూరి పంచాక్షరయ్య, ఎంపీటీసీ సభ్యులు జక్కం సర్వేశ్వరరావు, వల్లూరిపల్లి వంశీకృష్ణ, తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సిలార్‌సాహెబ్, ఎంఈఓ కే వెంకటేశ్వరరావు, నోడల్ ఆఫీసర్ సావిత్రి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చెట్లు పెంపకంతోనే మానవ మనుగడ



పద్మశ్రీ రామయ్యను సన్మానిస్తున్న కుమ్మరి సంఘం సభ్యులు

మణుగూరుటౌన్: మెక్కలు నాటక పోతే ముందు మందు తరాలలో మానవ మనుగడ మాయమైపోతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపెల్లి రామయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సుందయ్యనగర్‌లోని శ్రీ రామక్రిష్ణా విద్యాలయం(ఎస్ఆర్‌కే) నందు కుమ్మరి సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా దరిపల్లి రామయ్య దంపతులు, ఎమ్మెల్యే పాయం వెంటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ మానవుడు చెట్లను నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దరిపల్లి రామయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం మణుగూరు కుమ్మరి సంఘం సభ్యులు వనజీవి రామయ్యను, ఎమ్మెల్యే పాయం వెంటేశ్వర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు తిగుళ్ల శ్రీను, పి.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వర్లు, ఎన్.భిక్షపతి, సీహెచ్ ఉపేందర్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలోని సమస్యలను పరిష్కరించాలి

అశ్వాపురం:

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు తారా ప్రసాద్ డిమాండ్ చేశారు. గ్రంథాలయాన్ని ఆధునీకరించాలని, పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్‌ను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్ యూడీసీ కే.రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. గ్రంథాలయంలో ఇంజనీరింగ్, గ్రూప్–1, గ్రూప్–2, సింగరేణి పోటీ పరీక్షలకు కంప్యూటర్ మెటీరియర్ సమకూర్చాలన్నారు. మండల కేంద్రంలో ఆట స్థలం కేటాయించి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి తాటిపాముల అయిలయ్య, మండల అధ్యక్షుడు కొండా తేజ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌కు అభినందనలు



సబ్‌కలెక్టర్ పమెలా సత్పథికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న దోసపాటి పిచ్చేశ్వరరావు

అశ్వాపురం: భద్రాచలం సబ్‌కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పమెలా సత్పథిని భద్రాచలంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రోటరీక్లబ్ కోల్‌ఫీల్డ్ మణుగూరు అధ్యక్షుడు, దోసపాటి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

దోమతెరల పంపిణీ

పినపాక: వైద్యాధికారులు డాక్టర్ సుధీర్, శ్రీధర్ గడ్డంపల్లిలో 200 మంది గిరిజనులకు గురువారం దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజనులు దోమ తెరలను సద్వినియోగం చేసుకొని సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఈఓ వీరస్వామి, హెచ్‌ఏ వెంకట్, ప్రవీణ్, ఏఎన్ఎం భారతి పాల్గొన్నారు.

పాఠశాలలను బలోపేతం చేయాలి

బూర్గంపాడు: బాలికల పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రవి కోరారు. బూర్గంపాడులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం సావిత్రిబాయి పూలె జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడపిల్లలు ఉన్నత చదువులు పూర్తి చేస్తేనే సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు అనుగుణంగా ఆడపిల్లలను చదువుల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మరింత సహకారమందించాలన్నారు. సావిత్రిబాయి పూలె ఆశయసాధనకు అందరు కృషి చేయాలన్నారు. హెచ్ఎం పద్మలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు టీ.రమ, బీ.రాము, బీ.బాలు, ఎస్.వెంకటేశ్వర్లు, కేవీఎం మోహన్‌కుమార్, మాధురి పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

బూర్గంపాడు: ఏడాది క్రితం మృతిచెందిన కుమారుడిని మరిచిపోలేని ఓ తండ్రి మానసిక బాధతో బుధవారం రాత్రి కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మండల కేంద్రంలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు... బూర్గంపాడుకు చెందిన పెయింటర్ చెన్నాబత్తిన బాలరాజు(42) బుధవారం రాత్రి ఇంట్లోనే కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. ఏడాది క్రితం బాలరాజు కుమారుడు అనారోగ్యంతో చనిపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన బాలరాజు మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఆత్మహ్యాత్య చేసుకున్నాడు. మృతునికి భార్య కళావతి, ఒక కుమార్తె ఉన్నారు. ఎస్ఐ సంతోష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హలో సాక్షి..

ఇల్లెందు	9705348031
ఇల్లెందు అర్బన్	9848914357
ఇల్లెందు రూరల్	9848834400
టేకులపల్లి	9849246913
కామేపల్లి	9705444250

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం | జనవరి | 5 | 2018

మన ఇల్లెందు



న్యూస్‌బాక్స్

8న నిరుద్యోగ పాదయాత్ర

టేకులపల్లి: తెలంగాణాలో స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ టిజేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 8న నిర్వహించనున్న నిరుద్యోగ పాదయాత్రను జయప్రదం చేయాలని సంఘం ఇల్లెందు నియోజకవర్గ చైర్మన్ భూక్య రవి నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో టిజేఏసీ నాయకులతో కలిసి పాదయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలోని పరిశ్రమలలో జిల్లా వారికే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానాలను నిలిపివేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుతం పని చేస్తున్న వారందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రభుత్వం పరిశ్రమలను స్థాపించాలని, నిరుద్యోగులకు ప్రతి నెల ఐదు వేలు జీవనభృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల, టిజేఏసీ నాయకులు తేజావత్ మాన్‌సింగ్, గౌస్, భూక్య రాంబాబు, ఇస్లావత్ రాజేందర్, దొడ్డ సింగమ్మ, బోడ శోభన్‌బాబు, బోడ భీమ్లా తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలి



ఆందోళన దృశ్యం

ఇల్లెందుఅర్బన్: పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఏరియాలో ప్రధాన రహదారి చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించిన భగత్ సింగ్ విగ్రహాన్ని వెంటనే నిర్మించాలని కోరుతూ గురువారం పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్ ,సీపీఎం,సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ కార్యక్రమానుద్దేశించి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పృథ్వీ, ఏఐవైఎస్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి హరీష్ మాట్లాడుతూ దేశరక్షణ కోసం నిండు ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్ విగ్రహంను తొలగించడం సరికాదన్నారు. విగ్రహంను నిర్మించకపోతే దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. విద్యార్థి సంఘాల నాయకులు సీతారామరాజు, వేణు,శశంక్, సాయిరాం పాల్గొన్నారు.

ఐటీడీఏ ఏపీఓకు వినతిపత్రం

ఇల్లెందు: గత 17 ఏళ్లుగా గిరిజన బాలుర, బాలికల సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టళ్లలోని వంట వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు ఈసం నర్సింహ్మారావు కోరారు. గురువారం ఐటీడీఏ ఏపీఓ భీంరావ్‌కు వినతిపత్రమిచ్చారు. ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో పలు సెల్ఫ్‌మేనేజ్‌మెంట్ హాస్టళ్లల్లో వంట వర్కర్ల ను పర్మినెంట్ చేయాలని గిరిజన సంక్షేమశాఖ నుంచి జీఓ వెలువడినప్పటికీ ఐటీడీఏ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా వేతనాలు విడుదల చేయకపోవటంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఈసం పద్మ, మొక్కటి శైలజ, యదల్లపల్లి అంజమ్మ, ఈసం విజయ, స్వరూప, సుధ, దీప, ఈసం వెంకటమ్మ, రమణమ్మ, సరికొండ సరోజిని ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు ఏరియా జేకే–5 ఓసీ నుంచి సీహెచ్‌పీ వార్ఫ్‌లోడింగ్‌కు బొగ్గు రవానా చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు డి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు డిమాండ్ చేస్తున్నారు. గురువారం ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆ యూనియన్ బ్రాంచి కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ జీఓ ప్రకారంగా వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కార్మికులకు చట్టబద్ధమైనహక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీ ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

కిడ్నాప్ కలకలం



పద్మ (ఫైల్)



ప్రభాకర్ (ఫైల్)

ఇల్లెందు:

ఇల్లెందులో ఓ వివాహితను ఆమె భర్త కిడ్నాప్ చేశాడు. గురువారం రాత్రి 7.30 గంటల సమయంలో కాకతీయ నగర్ వెళ్లే దారిలోగల కొలిమి కొట్టం వద్ద ఇది జరిగింది. రోడ్డు వెంట కాకతీయ నగర్ వైపు నడుచుకుంటూ వెళుతున్న బండారు పద్మను భర్త ప్రభాకర్, ఆటోలో వచ్చి కిడ్నాప్ చేశాడు. స్థానికులు తెలిపిన వివరాలు..

ఖమ్మం జిల్లాపరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పద్మ కోసం, ఠాగూర్ హాస్పిటల్ వద్ద ఆటోలో ప్రభాకర్ కాపుగాశాడు. ఆమెను వెంబడించాడు. కాకతీయ నగర్ మోరీ సమీపంలో వెనుక నుంచి ఆటో వచ్చింది. ఆమెను అతడు బలవంతంగా ఆటో ఎక్కించాడు. ఇందిరానగర్ వైపు ఆటో దూసుకెళ్లింది. ఆమె కేకలు వేయడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. కిడ్నాప్ చేస్తున్నప్పుడు ఆమె కాలికి ఉన్న కట్‌షూలో ఒకటి జారి పడిపోయింది.

ప్రభాకర్–పద్మకు 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి 6వ తరగతి చదువుతన్న పదేళ్ల బాలుడు, 5వ తరగతి చదువుతున్న బాలిక ఉన్నారు. గత రెండేళ్లుగా ఈ దంపతులు గొడవ పడుతున్నారు. వీరి గొడవలు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లాయి. వీరికి పోలీసులు, గ్రామ పెద్దలు కౌన్సిలింగ్ చేసినప్పటికీ సఖ్యత కుదరలేదు. ఇల్లెందులోని ఇందిరానగర్‌లోగల తన పుట్టింటి వద్ద ఉంటూ ఖమ్మం వెళ్లి వస్తోంది. ఎస్‌ఐ కొమురెల్లి దర్యాప్తు చేస్తున్నారు. తల్లి పద్మ కోసం ఆ ఇద్దరు చిన్న పిల్లలు తల్లడిల్లుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్నెట్

ఇల్లెందుఅర్బన్:

పట్టణ,మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇంటర్నెట్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మూడు రోజుల క్రితం రూ 2వేల విలువ గల వైఫై రూటర్లతో పాటుగా జియో నెట్‌వర్క్‌కు సంబంధించిన సిమ్‌ను ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు చేతులమీదుగా పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేశారు. సిమ్ ద్వారా మూడు నెలల పాటు ఉచిత నెట్ సౌకర్యం కల్పించారు. అనంతరం పాఠశాలల గ్రాంట్ల నుంచి బిల్లు చెల్లించాల్సి ఉంటుంది.పట్టణ,మండలంలో 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇంటర్నెట్ సేవలు ప్రారంభం కావడంతో ఉపాధ్యాయులకు పని భారం తప్పినట్లైంది.

ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సమగ్ర సమాచారం ఇంటర్నెట్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. విద్యార్థులు ఆధార్ నమోదు,కుల గణన,మధ్యాహ్న భోజనం, శిక్షణ తరగతులు, ఉపాధ్యాయుల జీతభత్యాలు ,విద్యార్థుల ఫలితాలు ఇలా అనేక సమాచారాలను రికార్డుల ద్వారా పంపించేందుకు గతంలో హెచ్‌ఎంలు అనేక వ్యయప్రయాసలకు గురవుతుండేవారు. కొన్ని ముఖ్యమైన సమాచారాలను ఉన్నతాధికారులకు ఇంటర్నెట్ ద్వారా పంపించాల్సి వచ్చినప్పుడు పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేక ప్రైవేట్ ఇంటర్నెట్ కేంద్రాలను ఆశ్రయించాల్సి వచ్చేది. ఇక జియో వైఫైతో ఆ పనులన్నీ సులభమవుతాయని, విద్యార్థులకు డిజిటల్ తరగతులు చేరువవుతాయని హెచ్‌ఎంలు చెబుతున్నారు.

ప్రభుత్వ విద్య పటిష్టతకు ప్రభుత్వ కృషి

టేకులపల్లి: రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ విద్య పటిష్టతకు తెలంగాణా ప్రభుత్వం కృషి చేస్తున్నదని టేకులపల్లి జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్, స్టిక్కర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యాప్తికి అందరూ కృషి చేయాలన్నారు. సామాజిక, విద్యాభివృద్ధి తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి



క్యాలెండర్ ఆవిష్కరణ దృశ్యం

బి.కిషోర్‌సింగ్, జిల్లా ఉపాధ్యక్షురాలు వాసం వరలక్ష్మీ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రవికుమార్, ఆర్.రామకృష్ణరాజు, నాయకులు రాంచందర్, పాండురాజు, కృష్ణ, నాగలక్ష్మీ, సుజాత, హరి, మంజుల, మాధవి, ఉషశ్రీ, జ్యోతి, శంకర్, మాన్‌సింగ్, వరలక్ష్మీ, విజయనిర్మల, సంతు, ఉషారాణి పాల్గొన్నారు.

ఆదివాసీ సంఘాల ఆందోళన



వినతిపత్రమిస్తున్న నాయకులు

టేకులపల్లి: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ జరుగుతున్న ఆందోళనల్లో భాగంగా ఆదివాసీ సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో ఆదివాసీలు ఆందోళన చేపట్టారు. బోడు క్రాస్ రోడ్డు సెంటర్ నుంచి ప్రదర్శనగా బయలుదేరి వెళ్ళి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తహసిల్దార్ సరికొండ అంజం రాజుకి మెమోరాండం అందజేశారు. లంబాడీలకు ఎస్టీ ధృవీకరణ పత్రాలు ఇవ్వొద్దని, వారిని ఆ జాబితా నుంచి తొలగించాలని , వారికి రాజ్యాంగ బద్దత లేదని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ, ఏటిఎఫ్, ఏఎస్‌యూ, ఏఎంఎస్, నిరుద్యోగ జేఏసీ నాయకులు మోకాళ్ళ శ్రీనివాస్, కల్తి సత్యనారాయణ, పాయం ఆనందరావు, బుచ్చయ్య, సూరయ్య, వెంకయ్య, ఎంపిటిసి జబ్బ విజయలక్ష్మీ, తోలెం మల్లయ్య, పూనెం వెంకటేశ్వర్లు, సునిల్, ఈసం రామచంద్రయ్య, అనిల్, వీరభద్రం, వినోద్, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘144.. అప్రజాస్వామికం’

ఇల్లెందు: ఆదివాసీలు తమ న్యాయమైన సమస్య పరిష్కారం కోసం ఉద్యమిస్తుంటే ఉద్యమాన్ని అడ్డుకునేందుకు 144 సెక్షన్ విధించటం అప్రజాస్వామికమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసాల సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లంబాడీలకు ఎస్టీ హోదా లేదని, గత 40 ఏళ్లుగా ఎస్టీ రిజర్వేషన్ కొల్లగొడుతున్నారని, ఎస్టీలోని 9 ఆదిమ తెగలకే రిజర్వేషన్ వర్తించాల్సి ఉన్నప్పటికీ అడ్డదారిలో అక్రమంగా పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల ఆందోళనను అడ్డుకునేందుకు 144 సెక్షన్ విధించటాన్ని తీవ్రంగా ఖండించారు. 144 సెక్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెల్లం నర్సింహ్మారావు, వర్స నాగరాజు, చింత ఉపేందర్, సనప గోవర్ధన్, చైతన్య, వట్టం సాంబశివరావు, వర్స మల్లేష్, కిన్నెర కిషోర్, వీరభద్రం, రామనాథం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వెండితెర



తెలుగు

హలో: శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (9059602828), 11.00, 2.00, 6.00, 9.00.

ఎంసీఏ: కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

2 కంట్రీస్: లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.

ఐక్యతతోనే సమస్యలకు పరిష్కారం

టేకులపల్లి: ఐక్యమత్యమే అన్ని సమస్యలకు మార్గం చూపుతుందని టేకులపల్లి ఎంపీడీవో గంటా వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు దివ్యాంగుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలు గురువారం తెలంగాణా విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. బ్రెయిలీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సంఘం సభ్యత్వాలు, గుర్తింపు కార్డులను దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధకారంలో ఉన్న చూపులేని వారి జీవితాల్లో వెలుగులను నింపి అంధుల అక్షర ప్రధాతగా నిలిచాడని అన్నారు. అభివృద్ధికి, ఉద్యోగ, ఉపాధికి ,జ్ఞాన సముపార్జనకు అంగవైకల్యం ఏమాత్రం అడ్డుకాదని , దివ్యాంగులు అధైర్యాన్ని పక్కన పెట్టి సవ్యాంగులకు ఏమాత్ర తీసిపోకుండా అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జి.సతీష్, దివ్యాంగులు, నాయకులు బాబురావు, శ్రీను, బిక్కులాల్, కృష్ణ, రమేష్, భద్రు, రామకృష్ణ, అమ్మి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దివ్యాంగులు

'లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ రద్దు చేయాలి'



ర్యాలీగా వెలుతున్న నాయకులు, కార్యకర్తలు



అడ్డుకున్న పోలీసులు

ఇల్లెందు: లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్‌లో రాజ్యాంగ చట్టబద్ధత లేదని తుడుందెబ్బ, ఏటీఎఫ్,ఏవీఎస్, ఏఎంఎస్, నిరుద్యోగ జేఏసీల రాష్ట్ర నేతలు ముక్తి రాజు, సూర్నబాక ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వసంతరావు, కుర్సం అంజయ్య, కుంజ కృష్ణ, చాపల రమేష్‌బాబులు స్పష్టం చేశారు. గురువారం ఇల్లెందులో ర్యాలీ నిర్వహించేందుకు వస్తున్న ఆదివాసీలను మహబూబాబాద్, గుండాల, కొత్తగూడెం రోడ్డులో పోలీసులు అడ్డుకున్నారు. 144 సెక్షన్ విధింపు వల్ల ర్యాలీలు నిర్వహించరాదని, ర్యాలీ నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామంటూ పోలీసులు హుకుం జారీ చేశారు. దీంతో మహబూబాబాద్ రోడ్డులో జెండాల వాగు వద్ద ర్యాలీను ద్ధేశించి ముక్తిరాజు, చాపల రమేష్‌బాబు, కుర్సం అంజయ్యలు మాట్లాడుతూ లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్‌లో చట్టబద్ధత ఉంటే ఆయా రాష్ట్రాల్లో వివిధ కులాలుగా ఎలా చెలామణిలో ఉంటారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఒకే కులంగా పరిగణించబడని లంబాడీలు అయా రాష్ట్రాల్లో ఎస్సీలుగా, బీసీలుగా, ఓసీలుగా చెలామణిలో ఉన్నట్లు గుర్తు చేశారు. ఆదివాసీలు దేశవ్యాప్తంగా ఒకే కులంగా ఉన్నారని గుర్తు చేశారు. ఎస్టీ రిజర్వేషన్‌ను కొల్లగొట్టిన లంబాడీలను ఎస్టీల నుంచి తొలిగించే వరకు ఆదివాసీలు ఆందోళనలను విరమించరన్నారు. లంబాడీల వల్ల ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు ఎస్టీ రిజర్వేషన్లు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. తెలంగాణలో లంబాడీలను ఎస్టీ జాబితాలో కలుపనప్పటికీ ఆదివాసీలకు దక్కాల్సిన విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ,రిజర్వేషన్‌లను ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారులు లంబాడీలకు దోచిపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీ జాబితాలో చేర్చబడని లంబాడీలకు ఎస్టీ గుర్తింపు హోదాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల ఆందోళనలను అడ్డుకునేందుకే రాత్రికిరాత్రే 144 సెక్షన్ విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. 144 సెక్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రమిచ్చారు.

నాయకులు సూర్నబాక సుర్నబాక సురేష్, బర్ల రామ్మూర్తి, జబ్బా రామ్మూర్తి, మోకాళ్ల వెంకటనారాయణ, నాగేశ్వరరావు, కృష్ణార్జున్ రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

టేకులపల్లి: మండలంలోని తడికలపూడి పంచాయతీ కోక్యాతండా గ్రామంలో ప్రజలు సుఖ సంతోషాలతో సంబురాలు, జాతరలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుపుకునేందుకు ఎలాంటి ఆలయం లేదని ఆలయ నిర్మాణం, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోక్యాతండా గ్రామ ఆలయ కమిటీ గౌరవ చైర్మన్ తేజావత్ పీక్లా నాయక్, చైర్మన్ బానోతు శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం గ్రామంలో సమావేశం నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు, ఉద్యోగులు అందరి ఆమోదంతో గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం నిర్మించాలని తీర్మానించుకున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 5 నుంచి నిధుల సేకరణ, ఆలయ నిర్మాణ పనుల ప్రక్రియ మొదలు పెడతామని రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి అజ్మీర రమేష్, వైస్‌చైర్మన్లు దాదు, మోహన్‌లాల్, బాలు, నరేందర్, శంభు, కార్యదర్శులు రామోజీ, రాములు, పూల్ సింగ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అటకెక్కిన కంప్యూటర్ బోధన

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు పట్టణ,మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్య విద్యార్థులకు అందని ద్రాక్షగా మారింది. 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా సుమారు 5వేలకు పైగా మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పట్టణంలోని జేబీఎస్,గరల్స్‌హైస్కూల్, మండలంలోని చల్లసముంద్రం, సుభాష్‌నగర్ ఉన్నత పాఠశాలల్లో గత నాలగేళ్ల నుంచి కంప్యూటర్ విద్యబోధన అటకెక్కింది. ఇది ఇలా ఉండగా మండలంలోని 21 పిట్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్‌లే మంజూరు కాలేదు. కంప్యూటర్‌లు ఉన్న పాఠశాలల్లో క ంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న టీచర్లతో బోధిస్తున్నప్పటికీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించలేకపోతున్నట్లు తెలుస్తోంది. మండలంలోని సుభాషనగర్ ,చల్లసముద్రం జిల్లా పరిషత్ పాఠశాలతో పాటుగా పట్టణంలోని గరల్స్ హైస్కూల్‌లోని కంప్యూటర్‌లు గత మూడేళ్ల క్రితమే చోరికి గురయ్యాయి. ఆయా పాఠశాలల్లో కంప్యూటర్ బోధన పూర్తిగా నిలిచిపోయింది. జేబీఎస్‌ఉన్నత పాఠశాలలో గత నాలుగేళ్ల క్రితం నుంచే కంప్యూటర్‌లు మరమ్మతులకు గురయ్యాయి. మరమ్మతులు చేయించలేకపోవడంతో అవి మూలనపడ్డాయి. విద్యార్థులకు సాకేంతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టిన లక్ష్యం ప్రస్తుతం నీరుగారిపోతుంది. కంప్యూటర్‌లు లేని పాఠశాలల్లో కంప్యూటర్‌లను మంజూరు చేయడంతో పాటుగా మూలనపడ్డ కంప్యూటర్‌లను వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు,ఉపాధ్యాయులు కోరుతున్నారు.

విధుల్లోకి ఇల్లెందు ఎంపీడీఓ

ఇల్లెందు: ఇల్లెందు నూతన ఎంపీడీఓగా ఎండీ జాఫర్‌ఖాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత 8 నెలల క్రితం ఇక్కడి ఎంపీడీఓ నారాయణమ్మ పదవీ విరమణ చేయటంతో ఈఓఆర్డీగా పని చేస్తున్న కనకదుర్గకు బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో సిద్దిపేట చిన్న కోడూరు మండల ఎంపీడీఓగా పని చేస్తున్న ఎండీ జాఫర్‌ఖాన్‌ను నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. జాఫర్‌ఖాన్ ఇల్లెందు, గార్ల, గుండాలలో జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, సూపర్‌డెంట్‌గా పని చేశారు. అపార అనుభవం గల జాఫర్‌ఖాన్‌ను నియమించటంతో మండలం ప్రగతి పథంలో పయనించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా జాఫర్‌ఖాన్ మాట్లాడుతూ మండలంలో నూటికి నూరుశాతం స్వచ్ఛ భారత్‌లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం మీద దృష్టి సారించనున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి మీద దృష్టిసారిస్తానని, అందరి సహాకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.

రోడ్డు వెడల్పు తగ్గించాలి

టేకులపల్లి: మండల కేంద్రంలోని రహదారి వెంబడి నివాసాల యజమానులు, చిరు వ్యాపారులు బెంబేలెత్తున్నారు. హైదరాబాద్ ఘట్కేసర్ నుంచి భద్రాచలం వదరకు ఇల్లెందు, టేకులపల్లి మీదుగా జాతీయ రహదారి నిర్మించతలపెట్టిన నేపథ్యంలో సర్వే నిర్వహిస్తున్నారు. రోడ్డు మధ్య నుంచి 65 అడుగుల చొప్పున రెండు వైపులా తొలగించేందుకు కొలతలు, సర్వే ముమ్మరంగా సాగుతుండంతో ప్రజల్లో టెన్షన్ మొదలైంది. గురువారం చిరు వ్యాపారులు, నివాసాల యజమానులు టేకులపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ.. రోడ్డు వెడల్పు గురించి చర్చించారు. ఆర్‌అండ్‌బి రోడ్డుని ఆధారం చేసుకుని 50 అడుగులు వదిలి నిర్మాణాలు చేసుకున్నామని అన్నారు. ఇప్పుడు 65 అడుగులు రోడ్డు వెడల్పు చేస్తే నివాసాలు, దుకాణాలు కోల్పోతామని ఆందోళణ వ్యక్తం చేశారు.

Zone Guide

10 నుంచి ఎలక్ట్రీషియన్ అభ్యర్థులకు శిక్షణ

ఇల్లెందుఅర్బన్: సింగరేణిలో ఎలక్ట్రిషియన్ ఉద్యోగా కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 10వ తేది నుంచి 20 తేది వరకు ఎంవీటీసీ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారయణ గురువారం తెలిపారు. అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణకు వచ్చేందుకు ఆసక్తి గల అభ్యర్థులు 9వ తేదిలోపు ఎంవీటీసీ మేనేజర్ కార్యాలయంలో తమ పేర్లనునమోదు చేయించుకోవాలన్నారు.

8,9 తేదీల్లో 'మానిటరింగ్'

ఇల్లెందుఅర్బన్: విద్యాశాఖ విభాగంకు చెందిన రాష్ట్రస్థాయి మానిటరింగ్ టీమ్‌లు ఈ నెల 8,9 తేదిల్లో ఇల్లెందులో పర్యటించనున్నారు. టీమ్‌లు పాఠశాలలను తనిఖీ చేయనున్నారు. ఉపాధ్యాయుల బోధన తీరుతో పాటుగా విద్యార్థుల నైపుణ్యతను పరిశీలించనున్నారు. ప్రధానంగా త్రీఆర్స్ 60 రోజుల కార్యక్రమం వివరాలతో పాటుగా పాఠశాల గ్రాంట్స్ వినియోగంకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయనున్నారు.

నేడు హెచ్‌ఎంల సమావేశం

ఇల్లెందుఅర్బన్: రాష్ట్రస్థాయి మానిటరింగ్ వస్తున్న క్రమంలో ఈ నెల 5వ తేదిన ఎంఈఓ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరికి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు తెలిపారు. సమావేశంకు వచ్చే క్రమంలో హెచ్‌ఎంలు తమ వెంట పాఠశాల గ్రాంట్స్, త్రీఆర్స్ కార్యక్రమాలు, మధ్యాహ్నభోజనం ,పాఠశాలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో హాజరుకావాలని సూచించారు. మధ్యాహ్నం 2గంటల నుంచి సమావేశం కొనసాగనున్నట్లు తెలిపారు.

6న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

ఇల్లెందుఅర్బన్: పట్టణంలోని 24 కాలనీలో నూతనంగా నిర్మించిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఈ నెల 6వ తేదిన ప్రారంభించనున్నట్లు ఇల్లెందు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లా జడ్జి ఎం.లక్ష్మణ్ చేతులమీదుగా కోర్టు ప్రారంభం జరగనున్నట్లు చెప్పారు.

లంబాడీలను తొలగించాలి

కామేపల్లి: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి రామారావు ఆధ్వర్యంలో గురువారం కామేపల్లిలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. నాయకులు బొర్రా స్వామి పాల్గొన్నారు.




పదిలమేనా..?

పరీక్షల ఒత్తిడి వద్దు..ప్రణాళికే ముద్దు

కామన్ ఎగ్జామ్స్ అంటే..పదో తరగతి పిల్లల భయం అంతాఇంతా కాదు. కానీ..ఎలా రాయాలో..? ఏం చదవాలో..? అని ఊరికే ఒత్తిడికి గురికావొద్దు. ఇంతకాలం విన్న పాఠాలను చక్కటి ప్రణాళికతో సాధన చేస్తే..ముఖ్యమైన సబ్జెక్టులపై మరింత దృష్టి పెడితే..మంచి ఫలితాలొస్తాయని గ్రహించాలి. బట్టీ పట్టే విధానం వీడి, నిద్రమాని చదవడం ఆపేసి, ఆహార విషయంలో నిర్లక్ష్యాన్ని చెరిపేసి..శ్రద్ధ పెట్టి కాసేపు చదివినా, ప్రాధాన్యం గుర్తించి సాధన చేసినా మంచి గ్రేడ్ పొందొచ్చని సూచిస్తున్నారు నిపుణులు.




చుంచుపల్లి హైస్కూల్‌లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు

కొత్తగూడెం:

మార్చి 15 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో 13,235మంది విద్యార్థులు తొలిసారి పబ్లిక్ పరీక్ష రాయనున్నారు. ఇందుకోసం ఇప్పటి నుంచే అన్ని పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చదివిస్తున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాప్టర్ల వారీగా విభజించి, ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేశారు. తొలుత విద్యార్థులు పరీక్షలకు విషయ ప్రాధాన్యంగా సాధన చేయాలి. తొలుత వందశాతం సబ్జెక్టుపై పట్టు సాధించాలి. అనంతరం పాత పరీక్ష పత్రాలను పరిశీలించి సబ్జెక్ట్‌లు, చాప్టర్లలో ప్రశ్నలు అడిగే విధానం తీరును పరిశీలించాలి. విశ్లేషించుకుని అవగాహన పెంచుకోవాలి. పదో తరగతి విద్యార్థులు నిరంతరం సమగ్ర మూల్యాంకన విధానం(సీసీఈ)లో భాగంగా పట్టు సాధించాలి. అవసరం మేరకు గ్రూప్ స్టడీ ఉండాలి. ఈ విషయంలో లాభ, నష్టాలు రెండూ ఉన్నాయి. అవసరమైన సబ్జెక్ట్‌ల, చాప్టర్ల మేరకు పాటిస్తే మంచిది. అదీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పర్యవేక్షణలో సాగితే ఉపయోగకరం.

ఆహారం కీలకం..



విద్యార్థులు కష్టపడి, శ్రమించి సాధన చేసే ఈ రోజుల్లో తగినట్లుగా సమతుల్య, పౌష్టికాహారం అందాలి. మానసికంగా, శారీరకంగా అలసిపోయే అవకాశాలు ఉండటంతో ఆ ప్రభావం సాధనపై పడకుండా ఆహార నియమావళిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యానికి హానిచేసే ఫాస్ట్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండడం మంచిది. వీటి వలన అనారోగ్యం పాలైతే కీలక సమయం వృథాగా మారుతుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో స్నాక్స్ తీసుకోవాలి.

హాయిగా నిద్రపోండి..



కీలక సమయంలో విద్యార్థులు ఆరోగ్యం, నిద్ర విషయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంత చదివినా రోజుకు కనీసం 6గంటల నిద్ర పోవాల్సిందే. అనవసరంగా అర్ధరాత్రి వరకు చదివి ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. ఎక్కువసేపు మేల్కొంటే ఉదయం ఇబ్బంది పడతారు. జ్వరాలు, అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. తల్లిదండ్రులు ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలి.

కాలక్షేపానికి టాటా..



ఇది పరీక్షా కాలం కాబట్టి..విద్యార్థులు ఆటపాటలకు దూరంగా ఉండాలి. కాలక్షేపం మానాలి. ఆటపాటలకు, మాధ్యమాలకు టాటా చెప్పేయాలి. ప్రధానంగా టీవీ, సినిమాలకు దూరంగా ఉండాలి. కంప్యూటర్ గేమ్స్, సెల్‌ఫోన్‌ల జోలికి పోవద్దు. ఇక సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్ట్రాగామ్, ట్విట్టర్ వంటి వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

ప్రశాంతత ముఖ్యం..



పరీక్షలు అనగానే విద్యార్థుల్లో భయాందోళనలు ఉంటాయి. వీటిని పోగొట్టేందుకు, ఒత్తిడిని తొలగించుకునేందుకు ఏకాగ్రతను పెంచుకునేందుకు కొద్దిసేపు యోగాను పాటిస్తే మంచింది. వీలైనంత వరకు ఈ రోజుల్లో ఆందోళన కలిగించే విషయాలపై దృష్టి పెట్టకుండా ప్రశాంతమైన మనస్సుతో సాధన చేయాలి. చదువుకునే ప్రదేశం వద్ద ఎలాంటి గొడవలు, ఆటంకాలు లేకుండా చూసుకోవాలి. ధ్యాసంతా చదువుపైనే ఉండాలి.

స్పెషల్ టెస్ట్‌లు..



సాధారణంగా జనవరి నెలలో స్పెషల్ టెస్ట్‌లు పెడుతుంటారు. ఇవి చాలా ముఖ్యం. వాటి ఫలితాలను విశ్లేషించుకుంటూ తక్కువగా మార్కులు వచ్చే సబ్జెక్టులు, చాప్టర్ల విషయంలో కీలక సాధన చేయాలి. ప్రశ్నలను పలు విధాలుగా అడిగే తీరును విశ్లేషించుకుంటూ ముందుకు సాగాలి. ఏ సబ్జెక్ట్ కష్టంగా అనిపిస్తుందో తెలుసుకుని బాగా చదవాలి.

ప్రణాళిక అవసరం..



విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సిద్ధం కావాలి. ఆఖరుగా వచ్చే సబ్జెక్టులతో ప్రిపరేషన్‌ను ప్రారంభించి పూర్తి చేస్తూ రావాలి. ప్రశ్నలకు జవాబులను రాసే విధానంతో మెదడులో నిక్షిప్తం అయ్యే అవకాశం ఉంటుంది.

– ఎంవీ.రామారావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల అధికారి

నిజాయితీగా శ్రమించాలి..



విద్యార్థులు నిజాయితీతో చేసే శ్రమ వృథా కాదు. అది మంచి ఫలితాలను ఇస్తుంది. నిర్దిష్ట లక్ష్యంతో, ముందు చూపుతో, పటిష్టమైన ప్రణాళికతో ప్రిపరేషన్‌ను సాగించాలి. అప్పుడే కచ్చితంగా విజేతలుగా నిలుస్తారు.

– ఎంవీ.దయాళ్, ప్రధానోపాధ్యాయుడు, మేదరబస్తీ, కొత్తగూడెం

ఆరోగ్యం జాగ్రత్త..



పరీక్షల కోసం చదివేటప్పుడు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు. ఇంతకుముందు లాగే సమయానికి తినాలి. మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. సాయంత్రం వేళ చదివేప్పుడు స్నాక్స్ తీసుకోవాలి. పండ్లు, బిస్కట్లు, పాలు తీసుకోవడం మంచిది.

– డాక్టర్ రాంకుమార్, కొత్తగూడెం


ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు




ప్రయోగాత్మకం

భద్రాచలం ఐటీడీఏ పరిధిలో యోగా తరగతులకు శ్రీకారం

భద్రాచలం: మానసిక ప్రశాంతత పంచాలని, ఆరోగ్యంపై మరింత అవగాహన పెంచాలనే ఉద్దేశంతో గిరిజన సంక్షేమ విద్యాశాఖ అధికారులు ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేశారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆమోదంతో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమపాఠశాలల్లో యోగా తరగతులను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. భద్రాచలం ఐఏటీడీ పరిధిలోని ఆశ్రమాల్లో ప్రస్తుతం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. విద్యార్థులతో యోగాసనాలు చేయిస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరంలో జిల్లాలోని అన్ని ఆశ్రమాలు, ప్రాథమిక పాఠశాలల్లో సైతం యోగా తరగతులను నిర్వహించేలా కార్యాచరణ సిద్ధం చేశారు. నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులను మానసిక ఒత్తిడి నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, చదువుల్లో రాణించేలా గిరిజన సంక్షేమ సహాయ సంచాలకులు సీహెచ్.రామ్మూర్తి తీసుకున్న ప్రయోగాత్మక నిర్ణయం సత్ఫలితాల సాధన దిశగా సాగుతోంది. రోజువారీ తరగతుల నిర్వహణకు ఆటంకం లేకుండా ఉదయం వేళ విద్యార్థులచే యోగాసనాలు వేయిస్తున్నారు. ఇందుకోసం యోగా శిక్షకులను నియమించారు. భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహిస్తున్న యోగాసనాలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. విద్యార్థుల్లో సత్ప్రవర్తన తీసుకురావచ్చనే లక్ష్యంతో ఆశ్రమాల్లో యోగా తరగతులను ప్రారంభించారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల్లోని 23 ఆశ్రమ పాఠశాలల్లో ప్రతిరోజూ ఉదయం యోగా తరగతులను ఏర్పాటు చేశారు. ఏటీడీఓ జహీరుద్దీన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నివేదికను డీడీ రామ్మూర్తికి అందజేస్తున్నారు. 77 ప్రాథమిక పాఠశాలల్లో కూడా యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా జహీరుద్దీన్ తగిన ఏర్పాట్లు చేశారు. ఈ ప్రక్రియ మంచి ఫలితాలను ఇస్తోంది.

మొత్తం ఆశ్రమ పాఠశాలలు	46
వసతి గృహాలు	18
ప్రాథమిక పాఠశాలలు	217
పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లు	21
మొత్తం విద్యార్థులు	26,143


యోగాసనాలు వేస్తూ..

మరింత దృష్టి..



ఆశ్రమాల్లో చదువుకుంటున్న గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం యోగా తరగతులు నిర్వహిస్తున్నాం. ప్రస్తుతానికి మంచి పలితాలను ఇస్తోంది. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచనలతో ఆశ్రమాల్లో యోగాసనాలు చేయిస్తున్నాం. ఇది మంచి ఫలితాలను ఇస్తోంది.

– సీహెచ్.రామ్మూర్తి, గిరిజన సంక్షేమ సహాయ సంచాలకులు



మాట్లాడుతున్న ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

విజేత హైదరాబాద్

సీనియర్ బాస్కెట్‌బాల్ టైటిల్ దక్కించుకున్న రెండు విభాగాల జట్లు

పురుషుల ద్వితీయస్థానంలో రంగారెడ్డి - మహిళల రన్నరప్ మెదక్

ఖమ్మంస్పోర్ట్స్: నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో మూడు రోజులుగా కొనసాగిన తెలంగాణ నాలుగో సీనియర్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో పురుషుల, మహిళల విభాగాల్లో హైదరాబాద్ జట్లే విజేతలుగా నిలిచాయి. పురుషుల ద్వితీయస్థానం రంగారెడ్డి, తృతీయస్థానం వరంగల్ జట్లు దక్కించుకున్నాయి. మహిళల ద్వితీయ స్థానంలో మెదక్, తృతీయ స్థానంలో రంగారెడ్డి జట్లు నిలిచాయి. పురుషుల విభాగం ఫైనల్స్‌లో హోరాహోరీగా తలపడిన హైదరాబాద్– రంగారెడ్డిపై 84–63 స్కోరు తేడాతో ఘన విజయం సాధించి టైటిల్‌ను సాధించింది. మహిళల ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్– మెదక్ జట్లు తలపడగా 55–21 స్కోరు తేడాతో విజయం సాధించి హైదరాబాద్ టైటిల్‌ను నెగ్గింది. పురుషుల మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్– వరంగల్‌పై 80–38 స్కోరు తేడాతో, రెండో సెమీఫైనల్‌లో రంగారెడ్డి–కరీంనగర్‌పై 96–71 స్కోరు తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్స్‌లోకి ప్రవేశించాయి. మహిళల మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ –ఖమ్మంపై 58–04 స్కోరు తేడాతో, మెదక్–రంగారెడ్డి పై 74–64 స్కోరు తేడాతో గెలుపొంది ఫైనల్స్‌కు చేరాయి. ముగింపు కార్యక్రమానికి ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి నర్మాన్ ఐజాక్, టోర్నీ పరిశీలకులు, ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ ఎండీ.గౌస్ పాషా, బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్షులు జె.విజయ సారథి, కార్యదర్శి ఎంవీ.రమణయాదవ్, రాష్ట్ర బాస్కెట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షులు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఖమ్మం డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, కార్పొరేటర్లు నాగండ్ల దీపక్ చౌదరి, కమర్తపు మురళి, పగడాల నాగరాజు, హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ పి.రవిమారుత్, మానసిక వైద్యులు డాక్టర్ సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



విజేతలుగా నిలిచిన హైదరాబాద్ మహిళల, పురుషుల జట్లు

ఇండోర్ స్టేడియం నిర్మిస్తాం: పువ్వాడ అజయ్

జిల్లా కేంద్రంలో బాస్కెట్‌బాల్ సాధనకు ఇండోర్‌స్టేడియం నిర్మిస్తామని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..కొద్ది రోజుల్లోనే స్పష్టమైన ప్రకటన చేస్తామని అన్నారు. మారుతున్న క్రీడా వనరులకు అనుగుణంగా ఇండోర్‌స్టేడియం ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర కార్యదర్శి నర్మాన్ ఐజాక్ మాట్లాడుతూ జిల్లాలో బాస్కెట్‌బాల్‌కు మంచి ఆదరణ ఉందని వివరించారు.